RNI APTEL / 2006 / 17980

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

₹ : 5

CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY REGD. NEWS PAPER
PUBLISHED FROM VISAKHAPATNAM

ఎడిటర్ : వై.కనకరాజు

Br Y Kanaka Raju : 7981542666 / 9346960601
Br Y L Raviraju : 9985656511 | Br Y Dhana Raju : 9866113513


CHRISTAVANAADU
Post Box No. : 2
AdarshNagar(Po)
Visakhapatnam - 530 040

Website : christavanaadu.weebly.com
christavanaadu@gmail.com | christavanadu@gmail.com
christavanaadu1@yahoo.co.in
facebook: christavanaadu

దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము.

సంపుటి : 12 సంచిక : 16 2018 ఏప్రిల్ 1-15 పేజీలు : 8 +4

సత్యవాక్య పోరాటంలో... 12వ, సంవత్సరం.



## రక్షణకర్త

2లో



ప్రక్కవారికున్నది నాకు లేకపోయే అన్న దిగులు.. మనకు ఉన్నదీపోగొట్టుకునేలా చేస్తుంది.

- డా.కందాడై రామానుజా చార్యులు



గతాన్ని పట్టుకొని వేలాడేవాడు భవిష్యత్తును పోగొట్టుకుంటాడు.

- జాన్ పి.లాజరస్
రాజమండ్రి.



తన భద్రతకోసం ఆలోచించేవాడు కుక్కని పెంచుతాడు. సమాజ భద్రత కోసం ఆలోచించేవాడు మొక్కని పెంచుతాడు

- కాజల్ అగర్వాల్
('బాద్‌షా' చిత్రంలో)



2లో

ప్రకటన గ్రంథము



4లో

అభిషేకము యొక్క పరిచయము



4లో

దేవుడు అనురాగ బంధాన్నే కోరాడు



4లో

తుఫాను హెచ్చరిక



7లో

విశ్వాసులూ..! ఆలోచించండి!



7లో

విధేయతకే అర్థము చెప్పిన వినయశీలి



7లో

సెల్‌ఫోన్ వాడకం ఆరోగ్యము కాదా?

## గుడ్ ఫ్రైడే నాడు సంఘాల్లో..! సమాజంలో..!



ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్



కల్వరి బాప్టిస్ట్ చర్చ్



పెంతెకోస్టల్ చర్చ్



క్యుయంబి చర్చ్



సియోను మందిరం సంఘస్తులు

**విశాఖపట్నం :** గుడ్ ఫ్రైడే సందర్భంగా విశాఖపట్నంలోఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3వరకు ఆరాధనలు సంఘాల్లో జరిపారు. అందుకు భిన్నంగా సియోను మందిరం వ్యవస్థాపకులు పాస్టర్ శివశంకర్ లాజరస్ సమాజంలోకి వెళ్లి సువార్తను ప్రకటించారు.

DOWNLOAD FREE !
'CHRISTAVANAADU' App
@ GOOGLE PlayStore

ఈస్టర్ శుభాకాంక్షలు

బిషప్ పి.పీటర్ దంపతులు
మన్నా చర్చ్
గాజువాక, విశాఖ.



వైస్ ప్రెసిడెంట్ : మన్నా మినిస్ట్రీస్ ఇంటర్నేషనల్






**నా రక్షణ నిత్య ముండును నా నీతి కొట్టి వేయబడదు.** ★

నేటి సమాజంలో "రక్షణ" అనుమాటకు పరిపరివిధాల అర్థాలు చెబుతారు. సృష్టిలో ఒక్కొక్కరు ఒక్కొక్క విధమైన రక్షణానుభవాలను గూర్చి మాట్లాడుతారు. రాజకీయ పార్టీలకు వారి నాయకుని యొక్క తెలివి తేటలు, పరిపాలనా విధానాలే రక్షణ అని నమ్ముతారు. ఇదెంత వరకూ నిజమని మనమాలోచిస్తే ఇప్పటికి ఎన్నో రాజకీయపార్టీలు పుట్టినా అందనేకం గుర్తింపు పొందనివిగా.. మరికొన్నైతే కాలగతిలో కనబడకుండా పోయినవిగా వున్నాయి. అందువలన నాయకులు పార్టీని రక్షింపలేని విధం అనేకసార్లు మనకు కనబడుతుంది. ధనం రక్షిస్తుందనుకుంటే ఒకప్పుడు బీదలు ధనవంతులగుట వారే తిరిగి తమ అంతస్తులను కోల్పోవుటను చూస్తున్నాం. కీర్తిని తమకు రక్షణగా భావించువారెందరో తరువాత తరాలలో తమ ప్రభావాన్ని కోల్పోవుటను చూస్తున్నాం. ఇలా మనం ఆలోచిస్తూపోతే ఈ జీవిత కాలంలోనే మనం సంపాదించుకున్నవేవి మనకు రక్షణగా, తోడుగా నిలువలేక పోతున్నాయి. ఈ జీవితం తరువాత మరో గొప్ప జీవితం మానవులకుందని చెబితే నమ్మేదెవరు? పరిశుద్ధ గ్రంథంను ప్రేమించి చదివి గ్రహించు క్రైస్తవులు తప్ప. ఈ లోకంలో మనకు రక్షణ అనుకునేవేవైనా కనీసం మన జీవనయాత్ర భూమిపై ముగిసేవరకైనా ఉంటాయన్న నమ్మకంతో జీవించగలమా? అలాంటి నమ్మకం మానవులకుండుట అసాధ్యం. ఎందుకనగా ఇప్పటి యాంత్రిక జీవన విధానంలో పరుగుతో కూడిన పోటీతత్వం పెరిగిందనుట అతిశయోక్తికాదు. అటువంటి విపత్కర పరిస్థితులలో జీవిస్తున్న మనకు ఆదరణ లభించునది ఆధ్యాత్మికత లోనే సుమా!

ఆధ్యాత్మిక తత్వం అలవర్చుకున్నవారు ఎక్కువున్న ప్రాంతాలు ఎంతో శాంతివంతంగా ఉండుటను చూస్తున్నాం. అటువంటి వారు పరిసర ప్రాంతీయులందరికీ ఆదర్శప్రాయులుగా ఉంటూ వారిని తగిన సమయమందు ఆధ్యాత్మికతలోనికి నడిపించుటకు ప్రయత్నిస్తారు. జీవితాలలో కలిగే అనేక సంఘర్షణలకు సంతృప్తికరంగా సమాధానాలను ఇచ్చి శాంతిపథం వైపు నడిపేది ఆధ్యాత్మికతే. ఆధ్యాత్మికతలో క్రైస్తవం ఎంతో భిన్నంగా కనబడుతుందనేది మనకు తెలుసు

సమాజంలో భక్తులలో అధిక శాతం వారు తమ పాపాలకు ప్రాయశ్చిత్తంగా బలులు అర్పిస్తూ పాపాలకు రక్షణ పొందినట్లు భావిస్తూ ఉపశమనం పొందుతారు. మనకైతే తండ్రియైన దేవుడే తన ప్రియ కుమారున్ని ఈ లోకానికి పంపిశిలువపై బలి అర్పించి సర్వలోకులను పాపాలనుండి రక్షించినట్లు తెలుసు. ఈ రక్షణకు అంతం లేదు. శాశ్వత రక్షణ. ఈ యుగం నిలుచునంతవరకూ అనగా ప్రభువు రాకడ వరకూ కాపాడే నిత్యరక్షణ. ఇది మనలను నిత్యము రక్షించేదని గ్రహించి భయభక్తులు కలిగి వుండాలి.

అంతగొప్ప రక్షణను పొందిన మనలో అనేకులు రక్షణ విషయంలోను, దేవుని పనులయందును ఎంతో నిర్లక్ష్యతను అగుపర్చుట చూస్తుంటాం, వింటుంటాం. వారలా భావించుటకు కారణం వారికి దేవునిగూర్చి బోధించే బోధలో పసలేదని సులువుగా గ్రహించవచ్చును. అందువలన వారు దేవుని పనులయందు ఆసక్తి కనబర్చక రేపు చూదొచ్చు, చెయ్యొచ్చు అని వాయిదాలు వేస్తారు. అలా అనుకునేవారెవరైనా రేపటికి ఈ లోకంలో ఉండగలరని చెప్పలేనివారే అంటుంది లేఖనం. ఇది గుర్తెరగాలి. మనందరి రక్షణకు ప్రణాళిక దేవునిదైతే దిగ్విజయంగా దాన్ని అమలుపర్చిన వారు మన ప్రభువైన యేసుక్రీస్తు. మనకోసమే కాదుగాని సర్వలోకుల పాపాలకోసం ఆయన శిలువపై బలియై తన పరిశుద్ధ రక్తం చిందించినట్లు లేఖ నాలు సాక్ష్యమిస్తున్నాయి. మనకోసం దేవుని చిత్తం సంపూర్ణంగా నెరవేర్చుటకు భూమిపైకి నేటికి సుమారు 2000 సంవత్సరాలకు పూర్వమే శరీరధారిగా వచ్చిన దేవుని కుమారుడాయనని తెలియని క్రైస్తవులెవ్వరు? తెలుసుకున్న వారందరూ ఆయన చేసిన రక్షణ కార్యం ఎంత గొప్పదో తమ బ్రతుకు కాలంలో ఒకసారైన సంపూర్ణంగా ఆలోచించాలి. లేనియెడల అటువంటివారిని క్రైస్తవులనొచ్చా? అన్నది లేఖనాలెరిగినవారి ప్రశ్న.

**దేవుని ఎరుగుదుమని వారు చెప్పుకొందురు గానీ అసహ్యులును, అవిధేయులను, ప్రతి సత్కార్యము విషయమై భ్రష్టులునైయుండి. తమ క్రియలవలన ఆయనను ఎరుగనున్నట్టున్నారు.** ★

క్రీస్తునంగీకరించిన వారెవరైనా ఆయనను మరియెక్కువగా తెలుసుకొనుటకు ఇష్టపడాలి. అందుకు వారు పరిశుద్ధ గ్రంథంను క్షుణ్ణంగా ధ్యానించాలి. తెలియనివి సంఘకాపరులను, పెద్దలను, విజ్ఞులను అడిగి తెలుసుకోవాలి. ఇందుకు భిన్నంగా తమ బాగోగులను గూర్చియే చర్చిలకు వస్తూ ఎల్లప్పుడు తమ కొరకు మాత్రమే ప్రార్థనలు చేస్తూ జీవితం ముగించుకున్న వారు క్రీస్తుకు చేసిన మేలేమిటి? వారిని వారే పరీక్షించుకోవాలి. మారుమనస్సు పొంది ఆశీర్వాదానికి నోచుకోవాలి.

**అందరును తమ స్వకార్యములనే చూచుకొనుచున్నారు గాని యేసుక్రీస్తు కార్యములను చూడరు.** ★

పై దేవుని వాక్యం మనలో అనేకులకు ఎంతో హెచ్చరికగా ఉంది. అందువలన యేసు క్రీస్తును గూర్చి చేయవలసిన కార్యాలున్నాయని గుర్తెరగాలి. అవి తెలుసుకుంటూ చేస్తూ మన బ్రతుకు కాలం ముగించుకోవాలి. అట్లు చేయక బ్రతుకుకాలం ముగించుకున్న వారు క్రీస్తుకార్యాలను ఏమాత్రం ఆలోచించనివారేనన్నది సత్యదూరంగాదు. పరిశుద్ధ గ్రంథంనందు దేవుడు ఒక క్రమం ఏర్పరచారు. క్రమం ఎరిగి మన జీవితాలను ధన్యతను పొందువిధంగా మలచుకోవాలి. ఆ క్రమాన్ని ఇహమందు పాటించని వారిని ప్రభువేమంటున్నారో చూడండి.

**అప్పుడు నేను మిమ్మును ఎన్నడును ఎరుగను. అక్రమము చేయువారలారా నా యొద్దనుండి పొండని వారితో చెప్పుదును.** ★

ఇకపైనైనా బ్రతుకుకాలమంతా సర్వలోకం కోసం తన ప్రాణాన్ని పెట్టిన మన ప్రభువైన యేసు క్రీస్తును రక్షణకర్తగా గుర్తుంచుకుంటూ అనుక్షణం నిరీక్షణతో, భయభక్తులతో గడపాలి. **అనుదినము ఆయన రక్షణసువార్తను ప్రకటించుడి.** ★

ఆలాగున జీవించువారికి ఆయన కృప తోడుగా ఉంటుందనేది లేఖన సాక్ష్యం. సమయముండగానే ప్రభువు కార్యాలను తెలుసుకుంటూ, నిర్వర్తిస్తూ బ్రతుకును క్రీస్తునందు పండించుకోవాలి. రక్షణకర్తయైన దేవుడు సదాకాలం మనకును, ప్రభువు కార్యాసక్తి కలవారికిని తోడైయున్నారు. అందుకు 'దేవునికి స్తోత్రము'.

**క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమ పరుస్తున్నప్పుడు ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. మరిన్ని రాసేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకోగలరని కోరుతున్నాం -ఎడిటర్.**

# ప్రకటన గ్రంథము ③

**'ప్రకటన గ్రంథం' పై వివరణలు ఇప్పటివరకు మీరు రకరకాలుగా వినుంటారు!**
**అందుకు సంబంధించి ఓ వివరణ సీనియర్ పాస్టర్ ఎ.యం.అబ్రహాంగారి కలం నుంచి 'క్రైస్తవనాడు'కు ప్రత్యేకం!**



తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లాలో నివాసముంటున్న **పాస్టర్ ఎ.యం.అబ్రహాము** గారు ఏడు పదుల వయసులోనూ నిత్యం పరిశుద్ధగ్రంథాన్ని ధ్యానిస్తూ.. రచనలు చేస్తూనే ఉంటారు. సత్యాన్ని ఉన్నదున్నట్లు సమాజానికి అందించాలన్న ఆశయాన్ని పుష్కలంగా కలిగిన సీనియర్ పాస్టర్ రెవ.అబ్రహాము గారు అనుట అతిశయోక్తికాదు. వీరెంతో అనుభవజ్ఞులు.. నిగర్వి. అది వారింటికి వెళ్లేవాళ్లకి స్పష్టంగా కనబడుతుంది. వారి ఇతర రచనలు కూడా దీని తరువాత పాఠకులు చదువగలరు – **ఎడిటర్.**

12. 1:9 నందు శ్రమ అను మాట ప్రకటన గ్రంథములో 5 పర్యాయములు వ్రాయబడినవి. ఇందు 4 పర్యాయములు యోహాను దినములకు చెందినవి (1:9, 2:9, 2:10, 2:22) మరియొకటి మహా శ్రమల కాలమునకు చెందినది (7:14).
13. 1:9 నందు రాజ్యమను మాట యేసుక్రీస్తు ఈ లోకమునందు తన రెండవ రాకడలో స్థాపించు రాజ్యమునకు చెందినది(1:6, 1:9, 5:10, 11:15, 12:10, 20:4–6, 22:5 మరియు మత్తయి 4:17, 19:24)
14. 1:9 నందు సహనము అను మాట ప్రకటన గ్రంథమునందు ఏడు పర్యాయములు కలదు. క్రైస్తవులు శ్రమలలో కలిగియుండవలసిన సహనమును ఈ మాటలు సూచించును (1:9, 2:2,3, 2:19, 3:10,13:10, 14:12).
15. 1:9 నందు గల పత్మాసు ద్వీపమునందు చెట్లు లేవు. ఇది అగ్నిపర్వతములు కలిగిన ద్వీపము. దీని పొడవు 10మైళ్ళు. వెడల్పు 6మైళ్ళు. రోమీయులు నేరము చేయు వారిని ఈ ద్వీపమునకు చేరగా పంపేవారు.
16. 1:9 నందు యోహాను పత్మాసు ద్వీపమునందు పరవాసిగా ఉండుటకు రెండు కారణములు వ్రాయుచున్నాడు.

ఎ. దేవుని వాక్యము ప్రకటించుటను బట్టే

బి. యేసుక్రీస్తును గూర్చి తాను ఇచ్చిన సాక్ష్యమును బట్టే.

17. 1:10 నందు యోహాను ఆత్మవశుడైవున్నాడు. అనగా అతడు పరిశుద్ధాత్మలో ఏకమై అతనికి పరిపూర్ణముగా లోనై యున్నాడు. దీనికి వ్యతిరేక పరిస్థితి లూకా 22:3 నందు చదువగలము.
18. 1:10 నందు యోహాను ప్రభువు దినమందు ఆత్మవశుడై యున్నాడు. ప్రభువు దినము అనగా ఆదివారము (1కొరింథీ 16:2).
19. 1:10 నందు యోహాను బూరధ్వని వంటి గొప్ప స్వరము తాను విని యున్నాడు. మోషే కూడా దేవుని ఆజ్ఞలను పొందుకొనుటకు ముందు దేవుడు బూర యొక్క మహా ధ్వనిని వినిపించి అతనిని సిద్ధ పరచెను (నిర్గమ 19:16–19)
20. 1:10–11 నందు యోహాను తాను ఇక చూడనైయున్న వాటిని ఒక పుస్తకములో వ్రాసి ఆసియాలో 7 సంఘములకు పంపవలెనని ఆదేశించబడియున్నాడు.
21. 1:12–18 వచనములలో మహిమగల క్రీస్తు దర్శనము చూడగలము. ఇది ప్రకటన గ్రంథు యొక్క మొదటి భాగము (1:9)
22. 1:13 నందు 7 దీపస్తంభములు అనగా 7 సంఘములు.
23. 1:13 నందు వ్రాయబడిన మనుష్యకుమారుని పోలిన వాని గురించి దానియేలు 7:13–14, 10:5–10 మరియు ప్రకటన 1 నందు చదువగలము.
24. 1:12–16 నందు క్రీస్తును గురించి 8 విధములుగా వర్ణించబడినది.

ఎ. తన పాదములమట్టుకు దిగుచున్న వస్త్రము దరించుకొని రొమ్మునకు బంగారు దట్టికట్టుకొని యుండెను (1:13, దానియేలు 10:5)

బి. ఆయన తల వెంట్రుకలు తెల్లని ఉన్నిని పోలినవై హిమమంత దవళముగా ఉండెను. (1:14దానియేలు 7:9).

సి. ఆయన నేత్రములు అగ్ని జ్వాల వలె ఉండెను (1:14, 19:12, దానియేలు10:6, హబాక్కూకు 1:13)

డి. ఆయన పాదములు కొలిమిలో పూటము వేయబడి మెరయుచున్న అపరంజితో సమానమై యుండెను. (1:15, 10:1, దానియేలు 10:6)

ఇ. ఆయన కంఠస్వరము విస్తార జలప్రవాహముల ధ్వనివలె ఉండెను. (1:15,8:5, 10:2–4, 11:15, 14:2, 16:17–18, 19:6, కీర్తనలు 29, హెబ్రీ 12:26, దానియేలు 10:6).

ఎఫ్. ఆయన కుడి చేతిలో 7 నక్షత్రములను కలిగియున్నాడు. ఈ 7 నక్షత్రములు ఏడు సంఘముల కాపరులు. (1:20).

జి. ఆయన నోట నుండి రెండంచుల గల ఖడ్గము బయలు వెడలుచుండెను (1:16, 2:12, 2:16, 19:15, 19:21, ఎఫెసీ 16:17, హెబ్రీ 4:12)

హెచ్. ఆయన ముఖము మహా తేజస్సుతో ప్రకాశించుచున్న సూర్యుని వలె ఉండెను. (1:16, 10:1, దానియేలు 10:6).

**(నాల్గవ భాగం తదుపరి 'క్రైస్తవనాడు'లో)**

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



బ్రదర్ వై కనకరాజు (హోలీ బైబ్లిసిస్ట్)

# గొప్పవారు

గొప్పవారెవరంటే లోకాన అనేక రకాలుగా జవాబులొస్తాయి. ఆధ్యాత్మికం, ధనం, చదువు, ఉద్యోగం, వ్యాపారం ఇలా ఒక్కొక్కరు ఒక్కోదాన్ని గొప్పగా ఎంచుతారు. దాన్ని కలిగున్నవారు గొప్పవారని నమ్ముతారు. ఎవరి వాదన వారిదే! ఆ వాదం, దానివల్ల వచ్చే వివాదం మనకక్కర్లేదు. గొప్పవారు ఎవరు అన్న ప్రశ్నకు మన జవాబేంటి? దీనికీ మరనేక జవాబులు రావచ్చు. వస్తాయి కూడా! అందుక్కారణం పైనే మనం చెప్పుకున్నాం. ఒక్కొక్కరిది ఒక్కోరకమైన అభిప్రాయమని. దాన్నిబట్టే వారి నిర్వచనముంటుంది. ఇదే విషయానికి 'శకపురుషుడు' జవాబెలా ఇచ్చారో చదివితే ఒకింత ఆశ్చర్యం కలుగక మానదు. పరలోక రాజ్యములో ఎవరు గొప్పని శిష్యులు ఆయన్ని అడిగారు. దానికాయన ఓ చిన్న బిడ్డను దగ్గరకు తీసుకొని ఇచ్చిన జవాబు **– మీరు మనస్సు మార్పునొంది చిన్న బిడ్డల వంటి వారైతేనేగాని పరలోకరాజ్యములో ప్రవేశింపరని నిశ్చయముగా చెప్పుచున్నాను. కాగా ఈ 'బిడ్డవలె తన్నుతాను తగ్గించుకొనువాడెవడో' వాడే పరలోక రాజ్యములో 'గొప్పవాడు'.** చిన్నపిల్లలు నిష్కల్ములు. మనం గిల్లినా గిచ్చినా మరు నిమిషంలోనే అది మరచి మన దగ్గరకు వచ్చేందుకు సంశయించరు. మనం చేసిందాన్ని మరచిపోతారు. మనల్ని నవ్వుతూ పరవశింపజేస్తారు. అన్యాయమేంటో తెలియదు. అక్రమాలన్నవి ఎరుగరు. దోపిడి దుర్మార్గాలకు తావేలేదు. ఆకలేస్తేనే ఏడుస్తారు. ఆకలి తీరితే తన మన భేదం లేకుండా ఎవరిచెంతకైనా చేరుతారు. వారిని ఆనందింపజేస్తారు. తమ బోసి నవ్వులతో బాధల్ని మరచిపోయేట్లు చేస్తారు. ఇలా చెప్పుకుంటూపోతే చాలానే ఉన్నాయి. ఇప్పుడాలోచించండి, శకపురుషుడైన యేసుక్రీస్తు తన శిష్యులకిచ్చిన జవాబులో ఎంత మర్మముందో! యేసు చెప్పినట్లు 'తన్ను తాను తగ్గించుకున్న' ప్రతివారు 'పరలోకరాజ్యం'లోనే గొప్పవారైతే.. 'నరలోక రాజ్యం'లో మరెంత గొప్పగా కీర్తినొందగలరోకదా! ఇది 'సత్య' సాక్ష్యము.

(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పులతో మరోసారి ఇవ్వడమైనది!)

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
Andhra Bank
*Current A/C* : 13 96 111 00 00 00 52
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
State Bank of India
S/B A/c No.: 34513409917
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 7981542666 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏదైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రుల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!




రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★ వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★ ఈ మాటలు నమ్మకములు నిజములునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.శీలా రవిరాజు



మన కాలగతులు దేవుని చేతిలో ఉంటే మనం తప్పించుకొని ఎక్కడికెళ్లగలం? ఆలోచించండి! మనం తల్లి గర్భంలో పడినప్పటినుండి ప్రతి క్షణం దేవుని చిత్త ప్రకారమే ఉంటుందని ముందుగా ఎరగాలి. చిన్న ఉదాహరణ... దేవుడు మన తండ్రిద్వారా మనల్ని తల్లి గర్భంలోకి ప్రవేశింపజేసిన క్షణం మనం ఎరుగము. దీని విషయమై శాస్త్రవేత్తలందరూ అనేక పరిశోధనలు చేస్తూనే ఉన్నారు. అలాగే ఏ క్షణాన మనం భూమ్మీదకు వస్తామో మనకే కాదుగాని తల్లికి చికిత్స చేస్తున్న డాక్టర్లకు సైతం తెలియదు. వారు ' ఫలాన ఇన్ని గంటల్లో ' అని చెప్తారే తప్ప క్షణాలను చెప్పలేరు. అలాగే మనం భూమ్మీదకు వచ్చినప్పటినుండి మనకు తెలియకుండానే ఏడ్చుట, నవ్వుట, తల్లిని తరువాత తండ్రిని గుర్తించుట, నడచుట , మాట్లాడుట ఇలా అనేక విధాలుగా మార్పులు చెందుతుంటాం. అంటే ఏ సమయంలో ఏది జరగాలో అది ఆ సమయానికి దేవుడే మన పట్ల నెరవేరుస్తున్నారని గ్రహించాలి. అలాగే మన జీవితంలో చివరి ఘట్టం మరణం. ఇది కూడా ఏ క్షణాన వస్తుందో మనకు తెలియదు. ఈ రోజు మనం చూసిన వారు రేపటివరకు ఉంటారన్న గ్యారెంటీ లేదు. అసలు మనమే మరో క్షణం వరకు జీవిస్తామో జీవించమో గ్యారెంటీ లేదు. అది కూడా దేవుని చిత్త ప్రకారమే జరుగుతుంది. దేవుడు మనలను భూమ్మీదకు పంపినప్పుడు 'నరులారా తిరిగి రండి' అని అన్నారు కాబట్టి తప్పనిసరిగా ఎక్కడినుండి వచ్చామో అక్కడకు వెళ్లిపోవాల్సిందే! ఇది ప్రతి మనిషి జీవితంలో జరిగేదే. వెళ్లే చోటు శాశ్వతమైన దేవుని దగ్గరకా లేక ఆరని అగ్ని దగ్గరకా అనేది మన చేతుల్లో ఉంది. దేవుడు రెండు దారులు మన యొద్దనే పెట్టారని పరిశుద్ధ గ్రంథంలో చూడగలం. ఇంకో విషయం... మేము నడిచే దారి దేవుని చెంతకేనని అనుకొనే వారు ఉన్నారు. కాని అది నాశనానికి తీసుకెళ్తుందని వారికి తెలియదు. దేవుని మార్గం ఎప్పుడు నిమ్మళంగా ఉంటుంది. ఆ సంగతి వారికి తెలియదు. అట్టివారు వెళ్లే మార్గం ఎప్పుడు గజిబిజిగానే ఉంటుంది. ఎందుకంటే వారి సొంత ఆలోచనలతోనే జీవితాంతం నడుస్తారే గాని అసలు దేవుడు మన పట్ల ఆలోచించేది ఏంటి? ఆయన మనకు సిద్ధపరచిన త్రోవలోనే ప్రయాణిస్తున్నామా అనేది అనుక్షణం అందరూ సరిచూచుకోవాలి. మనం దేవునిలో నడవాలంటే ముందుగా దేవున్ని నమ్మాలి. ఆయన వాక్యాన్ని మన హృదయాల్లో ఉంచుకొని దానిని పాటించాలి. మరి ముఖ్యంగా ఎవరైనా తమ ప్రార్థనల్లో లోకానికి సంబంధించిన డబ్బు, పరపతి, హోదాలు అడిగేకన్నా నన్ను నీ మార్గంలో నడుపు తండ్రి అని వేడుకొంటే దేవుడు తప్పక ఆయన మార్గంలో నడిపిస్తారు. ఆయన నడిపించే మార్గం తన రాజ్యానికి కాబట్టి దానికి మార్గం ఆయనకు మాత్రమే తెలుసు. మనకు అండగా యేసుక్రీస్తువారు కూడా మన చెంతనే ఉన్నారు. ఈ లోకంలో అంతకన్నా ఇంకేం కావాలి. మన పుట్టుక దేవుని చిత్త ప్రకారం జరిగినప్పుడు మన నడవడిక కూడా దేవుని చిత్త ప్రకారం జరిగితే దేవుని ఆశీర్వాదం మనకే కదా. దేవుని ఆశీర్వాదం మనకు తోడైయుంటే ఈలోకంలో మన కన్నా గొప్పవారు ఉంటారా? ఉండరు. ఇది సత్యం. మన ప్రభువైన యేసుక్రీస్తు వారే దేవుడు వ్రాసుకున్న విధంగా నడిచారన్న లేఖనం పరిశుద్ధ గ్రంథంలో చూడగలం. మీరలా నడకుంటే ఆ లేఖనాన్ని బట్టే తీర్పులోకి వెళ్లగలరు. జాగ్రత్తసుమా!

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?!:** 'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! హోలీ బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసే మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసే ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు, సంగతులను అనేకం హోలీ బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచి 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు హోలీ బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601, 9866113513

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9346960601

# ఆంధ్ర సెంటినరి బాప్టిస్ట్ చర్చ్

యలమంచిలి, విశాఖ జిల్లా.



## ఈస్టర్ శుభాకాంక్షలు



రెవ.కిరణ్‌చంద్ర ప్రసాద్
పాస్టర్



టి.డి.ఎస్.కుమార్
ప్రెసిడెంట్



జి.డి.రాజశేఖర్
సెక్రటరీ



సి.హెచ్.రమేష్ బాబు
ట్రెజరర్

# ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్

కంచరపాలెం, విశాఖపట్నం.



## ఈస్టర్ శుభాకాంక్షలు



Rev.Dr.B.SAMUEL
(SAM DAVID) Pastor



Sri G.HERALD WILLIAM
President



Rev.M.P.SOLOMON RAJ
Secretary



Sri Ch.ANANDA RAO
Treasurer



Rev.D.PRABHUDAS
Vice - President



Sri Ch.PERUMALLA RAJU
Joint Secretary



Sri D.KIRAN KUMAR
Joint Treasurer



## "పునరుత్థాన పండుగ శుభాకాంక్షలు"

ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్, ఓల్డ్ ఐటిఐ జంక్షన్, విశాఖ-7లో 14-02-2018 నుండి 01-04-2018 వరకు జరిగిన క్రీస్తు సిలువ శ్రమల ధ్యాన కూటములు, పునరుత్థాన పండుగ ఆరాధనలు, సంఘ కాపరి మరియు మరొక 6గురు దైవ సేవకుల ద్వారా మా సంఘములో ఆరాధనలు జయప్రథముగావించిన లోకరక్షకుడైన యేసుక్రీస్తు పరిశుద్ధ నామమునకు హృదయపూర్వక కృతజ్ఞతా స్తుతులు చెల్లిస్తున్నాం.

పునరుత్థాన పండుగ, సంతోషము, ఆనందం, శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నామంటే ప్రభువు సమాధిలో ఉండకుండా మూడవ దినాన్ని పునరుత్థానుడైనందున, క్రైస్తవ సంఘము నేడు యింత సంతోషముగా ఉన్నదంటే ఆయన పునరుత్థాన శక్తి మన అందరికి ప్రాప్తమైంది కాబట్టే! అపవాది క్రియలు, పన్నాగములు లయమైనవి.. లయమౌతూనే ఉంటాయి. దేవునికి స్తోత్రము. ఈ సందర్భముగా మా ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ సంఘ సభ్యులందరితరుపున పునరుత్థాన శుభాకాంక్షలు తెలియజేయుచున్నాను.

ఇట్లు వందనములుతో.. రెవ.ఎం.పి.సాలొమోన్‌రాజు
సంఘ కార్యదర్శి, ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్.



# బిషప్‌గా అభిషేకించబడిన శ్రీమతి ఫ్లోరెన్స్ స్వర్ణకుమారి

**విశాఖపట్నం :** డా.తెరపల్లి విజయకుమార్ (1945-2016) సువార్త గాయకులుగా పేరెన్నికగన్న వారు. విశాఖ కల్వరి బాప్టిస్ట్ సంఘ సభ్యులు. సంఘ పెద్దగానూ సేవలందించారు. వారు ఎన్నో పాటలను పాడి శ్రోతలను ఆనందింపజేసారు.. ఆలోచింపజేసారన్న సాక్ష్యమున్నవారు. వారి శ్రీమతి ఫ్లోరెన్స్ స్వర్ణకుమారి వాక్యంపైగల ఆసక్తితో బైబిల్ కాలేజీలో తర్ఫీదు తీసుకున్నారు.. డిగ్రీలూ పొందారు. డా.తెరపల్లి విజయకుమార్ శ్రీమతి ఫ్లోరెన్స్ దంపతులు తమ వివాహ జీవితంలో గోల్డెన్ జూబ్లీ (50 ఏండ్లు) చూచిన వారు. సంగీతంలో దంపతులు చేసిన సేవలు.. ప్రయోగాలు గుర్తింపునొందదగినవి. గత రెండేండ్ల క్రితం డా.విజయకుమార్ ప్రభు చెంతకేగినా.. శ్రీమతి ఫ్లోరెన్స్ స్వర్ణకుమారి ఆ బాధను దిగమింగుతూ 'డాక్టరేట్' చేయడం ఆశ్చర్యమే. ఆ తర్వాతి దినాల్లో గాజువాకలోనున్న ప్రొఫెసర్ శామ్‌కుమార్ డైరెక్టరుగానున్న ఎపి థియోలాజికల్ యూనివర్సిటీ ద్వారా శ్రీమతి ఫోరెన్స్ స్వర్ణకుమారిని బిషప్‌గా అభిషేకించారు. ఇది వేదాంత విద్యయెడల వారికున్న మక్కువను చాటుతుందని శ్రీమతి ఫ్లోరెన్స్ స్వర్ణకుమారి సేవలను ఎరిగిన పలువురు భావిస్తున్నారు.

రాబోవు రోజుల్లో బిషప్ ఫ్లోరెన్స్ స్వర్ణకుమారి తమ గాస్పల్ సింగింగ్ మినిస్ట్రీ తరపున మరెన్నో రకాల సేవలందించాలని పలువురు క్రైస్తవులు కోరుతున్నారు.




## ఈస్టర్ శుభాకాంక్షలు

– సంఘ పెద్దలు మరియు విశ్వాసులు

# SMB Church

M.G.Road, Vizianagaram.



పాస్టర్ & ప్రెసిడెంట్
రెవ.ఎం.జోసఫ్ ప్రకాశ్



సెక్రటరీ : 'సంఘమిత్ర'
డా.ఆర్.ఎస్.జాన్



ట్రెజరర్
ఎం.ఎ.నాయుడు

Living Word
Theological College

"Living Word Theological College seeks to train and develop passionate servants of Jesus Christ to accomplish the Great Commission"

- Bishop Dhanraj Kota,
Chairman, LWT College.



# LIVING WORD Theological College

Netajinagar, Sainikpuri, Kapra, Hyderabad

**Offers**

Bachelor of Theology
2 Years Residential Course

**Qualifications**

Born Again & Inter Pass

**Contact for**

Application & Prospectus

# 101, YMCA Complex,
Sarojini Devi Road,
Secunderabad - 500 003
Ph : 040 27804433
njmoffice@gmail.com

Director : Rev.Dr.Dhanraj Kota
9849272313

PARTNERING WITH YOU
IN PURSUING YOUR CALL






## మేమెన్నటికీ మరువజాలని పాస్టర్ ఆశారాజ్!



తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లా బుధేరా గ్రామంలో సేవచేస్తున్నప్పుడు మా వివాహాన్ని జరిగించిన మిమ్మల్ని ఎప్పటికీ మరువలేం! 'క్రైస్తవనాడు' కుటుంబం యెడల మీరు చూపించిన ప్రేమ ఎన్నదగినది, మరువ జాలనిది. మరోసారి కృతజ్ఞతలు తెలిపేందుకు మిమ్మల్ని కలిసి మీతో గడిపిన దినం మాకు ఎంతో ఆనందాన్నిచ్చింది. అది జరిగి యేడాది తిరగక మునుపే మీరు ఈలోకాన్ని వీడారన్న సంగతి తెలిసి శరీరపరంగా దు:ఖాక్రాంతులమయ్యాం. కాని, ఆత్మపరంగా మీరు ప్రభువు చెంతకు చేరారన్నది మాకు ఆదరణ కలిగించింది. మీరు విడిచివెళ్లిన మీ కుటుంబానికి ప్రభువు ఆదరణ కలిగించుగాకని ప్రార్థిస్తున్నాం.. ప్రార్థిస్తుంటాం.



కుమారుడు క్రిస్ రాజ్ పాల్ తో
బ్రదర్ వై. ఎల్. రవిరాజు దుర్గా హర్షిత దంపతులు

## ఈస్టర్ శుభాకాంక్షలు

Gonthukupuli Sam Sunder
Prasanthi &
Abhishiktha Gwyneth

ఆంధ్ర బాప్టిస్ట్ చర్చ్, రుద్రూరి వీధి, విశాఖ-1.






## వాల్తేర్ సెమెట్రీ వారి ఈస్టర్ శుభాకాంక్షలు

సెమెట్రీ బోర్డ్‌వారికి సహకరిస్తున్న నాయకులకు, పాస్టర్లకు మా అభినందనలు! అలాగే మా ఆలోచనలు కార్యరూపం ధరించినప్పుడు మమ్మల్నెంతో ప్రోత్సహించి ముున్ముందుకు నడుపుతున్న మీ ప్రార్థనలనుబట్టి కృతజ్ఞతలు తెలుపుతున్నాం. స్థలాభావంవల్ల తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా '5 ఇన్ 1' సమాధులను మేము ఏర్పాటు చేసినప్పుడు విభేదించక బలపర్చి మరియు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు మీ మద్దతు తెలిపినందుకు మరోసారి విశాఖ క్రైస్తవులకు కృతజ్ఞులమని తెలియజేసుకుంటున్నాం - వాల్తేర్ సెమెట్రీ కార్యవర్గం.



### సుమారు 200 ఏండ్లకు పైబడిన పురాతన కార్ట్ (గుర్రపు బగ్గీ)

వాల్తేర్ సెమెట్రిలో ప్రవేశించిన వెంటనే కనబడుతుంది ఈ గుర్రపు బగ్గీ. ఆనాటి నుండి గత కొన్నేండ్లవరకు ఎందరో మహానుభావులైన సేవకుల పార్థివ దేహాల్ని మోసుకొచ్చిందీ బగ్గీ. అందు 'కెనడియన్ బాప్టిస్ట్ మిషన్ (సిబిఎం)' లో పేరెన్నికగన్న 'రాబర్ట్ డిక్సన్ స్మిత్' తదితరులున్నారు.





రెవ.జార్జ్ చీడి ప్రెసిడెంట్



రెవ.జి.మాత్యూపీటర్ సెక్రటరి



ఫాదర్.పి.థామస్ ట్రెజరర్

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

# అభిషేకము యొక్క పరిచయము

"అవి అతిపరిశుద్ధమైనవిగా ఉండునట్లు వాటిని ప్రతిష్ఠింపవలెను. వాటిని తగులు ప్రతి వస్తువు ప్రతిష్ఠితమగును. మరియు అహరోనును అతని కుమారులను నాకు యాజకులైయుండునట్లు నీవు వారిని అభిషేకించి ప్రతిష్ఠింపవలెను" (నిర్గమ 30:29,30). కనుక అభిషేకమును గూర్చి అధ్యయనం కొరకు ముందుకు సాగుదాం.



బిషప్.ఎం.ఎ.పాల్

అభిషేకము పొందుకొనవలెనను కుంటే క్రీస్తు శరీరమును సంఘములో నీ యొక్క స్థానమేమిటో తెలుసుకొని తీరాలి. **"కాబట్టి, మీరు సమాధానమను బంధము చేత ఆత్మ కలిగించు ఐక్యమును కాపాడుకొనుటయందు శ్రద్ధ కలిగిన వారై, ప్రేమతో ఒకనినొకడు సహించుచు, మీరు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా దీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణవినయముతోను సాత్వీకముతోను నడుచుకొనవలెనని, ప్రభువునుబట్టి ఖైదీనైన నేను మిమ్మును బతిమాలుకొనుచున్నాను. శరీరమొక్కటే, ఆత్మయు ఒక్కడే; ఆ ప్రకారమే మీ పిలుపు విషయమై యొక్కటే నిరీక్షణ యందుండుటకు పిలువబడితిరి. ప్రభువు ఒక్కడే, విశ్వాసమొక్కటే, బాప్తిస్మమొక్కటే, అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే. ఆయన అందరికిపైగా, ఉన్నవాడై అందరిలోను వ్యాపించి అందరిలో ఉన్నాడు. అయితే మనలో ప్రతివానికిని క్రీస్తు అనుగ్రహించు వరము యొక్క పరిమాణము చొప్పున కృప ఇయ్యబడెను"** (ఎఫెసీ 4:1-7). దేవుడు అనుగ్రహించిన కృపావరమును పొందుకొని సరిగ్గా ఉపయోగించుటకు అభ్యసించాలి. మరొక విషయమేమనగా ప్రేమయందు ఐక్యత కలిగి ఉండాలి. సంఘములో ఐక్యత కలిగియుండినట్లయితే అభిషేకము ఒకరినుండి మరొకరి మీదికి ప్రవహించుటను అనుభవించగలము. ఒకవేళ ఆ ఐక్యత లోపించినట్లయితే అభిషేకము ద్వారా దేవుడే నియమించిన స్థానమును కోల్పోవచ్చును.

తలమీద ప్రోక్షింపబడిన ఆ అభిషేకతైలము ప్రతి అవయవమును తాకుతూ క్రిందివరకు పారుతున్న ఆ తైలము నీవుండవలసిన స్థానములో ఉన్నట్లయితే నీ మీద ప్రవహిస్తూ నీగుండా కూడా ప్రవహిస్తూ దేవుడు ఆయన పనిని తుదముట్టించుటకు ముందుగానే నీకప్పగింపబడిన పరిచర్యను తెలియజేస్తుంది. **"సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు! ఎంత మనోహరము! అది తలమీద పోయబడి అహరోను గడ్డము మీదుగా కారి అతని అంగీల అంచువరకు దిగజారిన పరిమళ తైలమువలె ఉండును. సీయోను కొండమీదికి దిగివచ్చు హెర్మోను మంచువలె ఉండును. ఆశీర్వాదమును శాశ్వతజీవమును అచ్చటనుండవలెనని యెహోవా సెలవిచ్చియున్నాడు"** (కీర్తన 133:1-3).

1వ సమూయేలు గ్రంథం 16వ అధ్యాయములో దేవుని యొక్క అభిషేకము ఎలాగు నిరూపించబడెనో మూడు రకములుగా ముగ్గురు వ్యక్తుల జీవితాలలో చూడగలము.

మొదటిరకము వ్యక్తులు : వీరు నిపుణులు, నిష్ణాతులు, తలాంతులు కలిగిన వారు, విద్యాధికులు కానీ దేవునిచేత అభిషేకించబడిన వారు కారు. **"అప్పుడు యేసు – చూచుకొనుడి, పరిసయ్యులు సద్దూకయ్యులు అనువారి పులిసిన పిండిని గూర్చి జాగ్రత్తపడుడని వారితో చెప్పెను. కాగా వారు – మనము రొట్టెలు లేనందునగదా (ఈ మాట చెప్పెనని) తమలో తాము ఆలోచించుకొనుచుండిరి. యేసు ఇది ఎరిగి అల్పవిశ్వాసులారా – మన యొద్ద రొట్టెలు లేవని మీరెందుకు ఆలోచించుకొనుచున్నారు? మీరింకను గ్రహింపలేదా? అయిదు రొట్టెలు అయిదు వేలమందికి పంచిపెట్టినపుడు అదియైనను, ఏడు రొట్టెలు నాలుగు వేలమందికి పంచిపెట్టినపుడు ఎన్ని గంపెళ్లు ఎత్తితిరో అదియైనను మీకు జ్ఞాపకము లేదా?"** (మత్తయి 16:6-10). అభిషేకము లేకపోయినట్లయితే పరిచర్యలేనట్లే. అభిషేకించబడని వ్యక్తిని దేవుడు ఉపయోగించుకొనడు (దేవుని పరిచర్య కొరకు). యెష్షయి కుమారులలో ఒకడిని అభిషేకించుటకొరకు సమూయేలును దేవుడు పంపించాడు. అతని కుమారులలో ఏడుగురు అభిషేకించబడలేదు. సమూయేలును వారిలో ఎవ్వరిని అభిషేకించుటకు దేవుడు అనుమతించలేదు. సందేహము లేదు వీరు బలవంతులు, యుద్ధ నైపుణ్యము గలవారు. కాని అభిషేకించబడలేదు. ఎలియాబు నిష్ణాతుడే గాని అభిషేకించబడలేదు. **"వారు వచ్చినపుడు అతడు ఎలియాబును చూచి నిజముగా యెహోవా అభిషేకించువాడు ఆయన ఎదుట నిలిచియున్నాడని అనుకొనెను"** (1 సమూయేలు 16:6).

రెండవ రకము వ్యక్తులు : వీరు సౌలు వలె గతాభిషేక అనుభవంగలవారు. సౌలు బలశాలి, ఇశ్రాయేలీయులందరిలో పొడగరి. శరీరసౌష్టవం గలవాడు. అంతేకాక యుద్ధ ప్రావీణ్యత గలవాడు. అయినప్పటికీ దేవుని చిత్తమునకు అవిధేయత చూపిన కారణాన దేవుడు అభిషేకించి తనకిచ్చిన స్థానాన్ని కోల్పోయాడు. ఇది చాలా విచారకరము. దేవుడిచ్చిన అధికారాన్ని, రాజ్యాన్ని మరియు రాజరికమును కూడా కోల్పోయాడు.

న్యాయాధిపతుల గ్రంథములో సంసోను అనే వ్యక్తిని చూడవచ్చు. ఫిలిష్తీయుల గుండెలను భయముగా మారిన వ్యక్తి (న్యా॥ 16:20). తన ప్రజలను విమోచించుటకు ఎన్నుకొనబడిన వ్యక్తి. అద్భుతమైన అభిషేకమును దేవుడు సంసోనుపై ఉంచాడు. ఇతడు కూడా ఆ అభిషేకమును కోల్పోయాడు. ఏ పని కొరకు ప్రత్యేకింపబడినాడో (నాజీరు చేయబడినాడో) దానినుండి తొలగింపబడినాడు. కంటి చూపును కోల్పోయాడు. శత్రువుల చేతిలో బానిసగా మారిపోయాడు. దేవుని ఆత్మ తననుండి వైదొలగిపోయాడన్న నిజాన్ని గ్రహించలేకపోయాడు.

మూడవ రకానికి చెందినవారు : వీరు దేవుని యొక్క సంకల్పము చొప్పున పిలువబడి ఆయన ప్రజలకొరకు, ఆయన ఉద్దేశ్యమును నెరవేర్చుటకు అభిషేకింపబడినవారు.

ఉదాహరణకు దావీదు : తన అన్నలవలె బలవంతులు గాని యుద్ధశూరుడు గానికాడు. ఒక చిన్న గొఱ్ఱెల మందను కాచుకొనే పని అప్పగింపబడిన బాలుడు. అయినప్పటికీ దేవుని యొక్క అభిషేకము తన జీవిత గమనాన్నే మార్చివేసింది. తన స్థానాన్ని తన గమ్యాన్ని కూడా మార్చివేసింది. దావీదును గూర్చి స్వయంగా దేవుడే సాక్ష్యమిస్తున్నాడు (అపొ.కా. 13:23,24).

ఈ మూడు రకాలకు చెందినవారు కాక మరొక రకం వారున్నారు. వారెవరంటే దేవునిచేత అభిషేకించబడిన దైవజనులను శపించేవారు, అసహ్యించుకొనేవారు, వారిని అగౌరవపరచేవారు.

ఉదాహరణకు – గొల్యాతు ప్రఖ్యాతి గాంచిన యోధుడు. ఇశ్రాయేలు దేశమంతటిలో ఒక్కడు కూడా అతని ఎదుట నిలవజాలలేకపోయాడు. రాజైన సౌలుతో సహా. అయితే చిన్నవాడైన దావీదు మీద ఉన్న దేవుని యొక్క అభిషేకము యొక్క శక్తిని చనిపోయినంత వరకు కానలేకపోయాడు.కనుక దేవుని చేత అభిషేకించబడిన దైవజనుని గాని, అతనిపైనున్న అభిషేకాన్ని గాని తక్కువ అంచనా వేయకూడదు. చాలా జాగ్రత్త వహించాల్సి ఉంది.అభిషేకించబడిన దైవజనునిలోనుండి ప్రవహించు అభిషేకం విషయంలో ఎంత జాగురూకత కలిగియుండాలో ఈ లేఖనాల పరిశోధన ఆధారంగా మనం గ్రహించాలి.

# దేవుడు అనురాగ బంధాన్నే కోరాడు



రెవ.టి.ఎ.ప్రభుకిరణ్
హైద్రాబాద్

ప్రభువు 'అడగండి మీకిస్తాను' (మత్తయి 7:7) అన్నాడే తప్ప, అడిగితేనే ఇస్తాను అనలేదు. అలా అని ఉంటే కేవలం మన గుండెకొట్టుకోవడానికే అంటే బతికుండేందుకే నిమిషానికి డెబ్బైసార్లు చొప్పున మనం ఆయన్ని అడగవలసి వచ్చేది. వెనక్కి తిరిగి చూసుకుంటే, దేవుణ్ణి అడిగి పొందిన ఆశీర్వాదాలకంటే అడక్కుండా పొందినవే జీవితంలో అత్యధికంగా ఉంటాయి. పైగా దేవుణ్ని అడిగి కూడా పొందలేకపోయిన విషయాల కారణంగా అనుభవించిన ఆశీర్వాదాలు వాటిలో బోలెడుంటాయి. అందుకే మన ప్రార్థనలు పిటిషన్ల స్థాయి నుంచి కృతజ్ఞతాయాగాల స్థాయికి ఎదగాలి. ఆత్మీయ జీవితంలో మనం ఆరోగ్యంగా ఉన్నామనడానికి ఇదే సూచిక. 'ప్రభువా! ఇవన్నీ మంచివి గనుక నాకివ్వు' అనే ప్రార్థనలో విశ్వాసం ఉండదు. 'ప్రభువా, ఇవన్నీ నీవు నాకిచ్చావు గనుక నాకు ఇవి మంచివి' అన్నదే విశ్వాసయుతమైన ప్రార్థన.

ఒకసారి శిష్యులు మాకూ ప్రార్థన నేర్పమంటూ ప్రభువును కోరారు. 'పరలోకమందున్న మా తండ్రీ' అన్న సంబోధనతో ప్రార్థన ఆరంభం కావాలని ఆయన వారికి నేర్పించాడు (మత్తయి 6:9). ప్రార్థన అనే అత్యంత పరిశుద్ధమైన ఆత్మీయ నివేదనా ప్రక్రియలో మానవాళి దేవుణ్ణి తండ్రిగా భావించి ఆశ్రయిస్తుంది. నియమాలను నిక్కచ్చిగా అమలు చేసే మనసులేని శక్తిగా అప్పటివరకూ దేవుణ్ణి భావిస్తూ వచ్చిన ఆనాటి ఛాందస యూదు సమాజంలో, దేవున్ని తండ్రిగా యేసుక్రీస్తు ఆవిష్కరించడం అత్యంత విప్లవాత్మకమైన పరిణామం. అలా యేసుక్రీస్తులో ఈ లోకమంతా దేవునితో అనుసంధానమై ఒక కుటుంబంగా రూపుచెందగా, ఆ కుటుంబానికి దేవుడు యజమానిగా, తండ్రిగా ఉన్న కృపాయుగం ఆయన కుమారుడైన క్రీస్తుతో ఆరంభమైంది. ఆదిమానవుడైన ఆదాము అవిధేయత కారణంగా ఏదెనుతోటలో తెగిపోయిన దైవమానవ బంధం యేసుక్రీస్తు వారి సిలువ యాగం ద్వారా పునరుద్ధరించబడింది. అంతేకాదు ఆ బంధం ఒక బంధుత్వంగా మారింది. ఆ బాంధవ్యంలో దేవుణ్ని 'తండ్రీ' అని సంబోధించడంలోనే మానవుడు ఎంతో ఆదరణ పొందుతాడు. తల్లిదండ్రుల సాన్నిధ్యంలో వారి సంతతికి ఉండే భద్రతాభావం, భవిష్యత్తును గూర్చిన నిశ్చింత, పొంగిపొర్లే పరస్పరానురాగం ఈ వినూత్న దైవమానవ బంధంలో మానవుని సొంతమయ్యాయి. దేవదేవుని మహా కుటుంబంలో భాగం కావడంతో మానవుని యుగయుగాల ఒంటరితనం పటాపంచలయింది.

అవసరార్థం ఏర్పడే బంధాల్లో అనురాగం ఉండదు. అవి కేవలం ఆర్థిక సంబంధాలే. దైవ మానవ సంబంధం అలాంటిది కాగూడదని ప్రభువు కోరుకున్నాడు. ఆయన మానవునితో నిరంతర సహవాసాన్ని కోరుకుంటున్నాడు. మానవుడు కూడా దేవునితో బలమైన సంబంధాన్ని కలిగి ఉండాలి. ప్రార్థనను అవసరాలకోసం అపద్ధర్మ సాధనంగా వాడుకోకూడదు. ఇది మన సమస్యలకు, సంక్షోభాలకు, కన్నీళ్ళకు, అవసరాలకు అతీతమైన విశ్వాసప్రక్రియగా ఉండాలి. అప్పుడే నిజమైన, ఆయనదైన శాంతి మన స్వంతమవుతుంది.

# తుఫాను హెచ్చరిక

**ఎన్నిసార్లు గద్దించినను లోబడనివాడు మరి తిరుగులేకుండ హఠాత్తుగా నాశనమగును. సామెతలు 29:1**



డా.పి.బి.మనోహర్
తెనాలి

ఉత్తర ఇంగ్లాండ్‌లో ఈవ్ మౌత్ అనే సముద్ర తీర గ్రామములో అనేమకంది జాలరులు నివసిస్తూ ఉన్నారు. వాతావరణము సరిగా లేనందు వలన వారిని సముద్రములోనికి వెళ్లవద్దని అధికారులు హెచ్చరిక జారీ చేసారు. వారము రోజులపాటు మబ్బుగా ఉన్నందువల్ల జాలరు లందరూ వేటకు వెళ్లలేదు. 8వ రోజున నీలాకాశములో సూర్యుడు ప్రకాశముగా కనిపించాడు. వాతావరణము కొంత తెరిపి ఇచ్చినందున అందరూ ఎంతో సంతోషించారు. తుఫాను దాటిపోయిందని జాలరులందరూ చేపలు పట్టుటకు బయలుదేరారు.

41 పడవలు హార్బర్‌ను విడచి వెళుటకు సిద్ధమైనవి. అంతలో సైరన్ మోగినది. తుఫాను హెచ్చరిక కేంద్రము నుండి "తుఫాను వచ్చుచున్నది సముద్రములోనికి వెళ్లవద్దు" అను హెచ్చరిక అందరికి వినబడినది. కాని సూర్యుడు ప్రకాశవంతముగా కనిపించుచున్నాడు. ఒక్క మబ్బు తునక అయినా కనబడుట లేదు అని వారు ఆ హెచ్చరికను నిర్లక్ష్యపెట్టి సముద్రములోనికి వెళ్లారు.

కొన్ని గంటలు గడచిన తరువాత తుఫాను వచ్చినది. ప్రతీ పడవలోనూ ఐదు లేక ఆరుగురు జాలరులు ఉండిరి. వారందరూ గల్లంతు అయ్యిరి. హెచ్చరికను వారు నిర్లక్ష్యపెట్టారు. గనుక వారందరూ తుఫానులో గల్లంతు అయ్యిరి. నేడును అనేకులను రాబోవు తీర్పును తప్పించుకొనుడని అనేకులు హెచ్చరించుచున్నారు. అనేకులు వాటిని పెడచెవిని పెట్టుచున్నారు.

**మీరు మూర్ఖులగు ఈ తరము వారికి వేరై రక్షణ పొందుడని వారిని హెచ్చరించెను. అపొ.కార్య.2:40. అతడు వచ్చి దేవుని కృపను చూచి సంతోషించి, ప్రభువును స్థిర హృదయముతో హత్తుకొనవలెనని అందరిని హెచ్చరించెను అపొ.కార్య.11:23**

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక





రెవ.డా.యేసుపాదం


పి.ఇమ్మానుయేల్

● మనుషులు పుట్టుకతో పాపులన్న రెవ.డా.పి.యేసుపాదం(విశాఖపట్నం) బోధను గురించి 'క్రైస్తవనాడు' పేపర్లో ఇవ్వబడిన ముందస్తు ప్రకటనపైనే స్పందించి, ఖండన తెలిపారు బిషప్ కె.జాన్‌దేవదాస్ (హైద్రాబాద్)

● 'క్రైస్తవనాడు'లో గత డిసెంబర్‌లో 'జ్ఞానుల చరిత్ర అని ప్రచురించబడిన దానిపై కూడా బిషప్ కె.జాన్ దేవదాస్ స్పందించారు. రచయిత పి.ఇమ్మానుయేలు (విశాఖ) గారితోబాటు వారి ఖండనతో కూడిన వారి స్పందనను 'క్రైస్తవనాడు'కు పంపారు.

**(ఆ యా రచనలు.. వాటిపై స్పందనలను తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో ప్రచురించగలం – ఎడిటర్)**


బిషప్ కె.జాన్ దేవదాస్

**'క్రైస్తవనాడు' పేపరు మరింత విస్తరించేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోవాలన్నది మా మనవి. - ఎడిటర్**

# విధేయతకే అర్థము చెప్పిన వినయశీలి


శ్రీమతి డి.వివేకవతి.జో.
అధ్యక్షులు : తెలుగు బాప్టిస్ట్ చర్చ్
నెల్లిమర్ల, విజయనగరం.

గురువర్యులెవరైన నీ ధరయందు శిశ్యుల పాదములు కడిగి
దీన చరితులైరా? – ఒక్క యేసు ప్రభువులవారు తప్ప!
యేసూ కరుణింపుమని కబోధి సర్వము – చెవుల తాకినంతనె
దృష్టి భాగ్యముకల్గించిన దెవ్వరు? – ఒక్క యేసు ప్రభువులవారు తప్ప!
నీ విచటయున్నచో నా సహోదరుడు – చావక యుండియుండెనే
అని గాద్గద స్వరముతో పల్కిన నాతి సర్వము విని
– పార్థివ శరీరమునకు ప్రాణము పోసిన అద్భుతకరుడెవ్వరు?
– ఒక యేసు ప్రభువులవారు తప్ప!
సిలువలో తన్ను జంపువారిని చూచి –
కరుణతో తండ్రీ! వీరేమిచేయుచున్నారో వీరికి తెలియదు వీరిని
క్షమించుమని వేడిన – వినయశీలి ఎవరు? – ఒక్క యేసు ప్రభువులవారు తప్ప!
ఈ ధరణీతలమందు – లోకమంతటిని పాపవిమోచన గావించుటకు
తానే బలియై – సిలువలో మరణించిన – మహిమోన్నతుడెవరు? –
ఒక్క యేసు ప్రభువులవారు తప్ప?

## ఆధునిక యుగమా ? అర్ధంకాని గందరగోళమా ?

# సెల్‌ఫోన్ వాడకం ఆరోగ్యము కాదా?


బ్రదర్ యం.రాము
క్రీస్తు సంఘము - క్రైస్ట్ గాస్పల్ టీం
తుని

ప్రస్తుతం ప్రతీ ఒక్కరు తెలుసుకోవలసిన అత్యంత ప్రాముఖ్యమైన సంగతి cell phone యొక్క చరిత్ర. ఈరోజులో cell గురించి తెలియని వారంటూ ఎవరూలేరు గదా. ప్రతీఒక్కరికీ cell సర్వాంతర్యామి అయ్యింది. cell గురించి కొన్నివిషయాలను తొలుసుకుందాం 1870లో టెలిఫోన్‌ను అలెగ్జాండర్ గ్రాహంబెల్ కనిపెట్టెను. ఈరోజు మనం hello అంటూ సంభాషనను మొదలుపెడతాము అసలు హలో అనేది ఈ గ్రాహంబెల్‌గారి యొక్క ప్రియురాలు పేరు. తర్వాత 1973లో ఏప్రిల్ 3న న్యూయార్క్‌లో మార్టిన్ కూఫర్ సెల్‌ఫోన్‌ను కనుగొని మొట్టమొదటి సెల్‌ఫోన్‌లో మాట్లాడిన వ్యక్తిగా పేరుపొందెను. 1983లో 1kg బరువు,10,000డాలర్ల విలువగల సెల్‌ను తయారుచేసెను. 1992లో ibm company వారు smart phoneను పరిచయం చేసారు. ప్రస్తుతం మనమంతా smart phones వాడకంలోనే ఉన్నాము.

అయితే ఈ smart phone మనకు ఎంతవరకు మేలు చేస్తుందో, కీడు చేస్తుందో గమనించాలి. smart phone వలన సమాజానికి కొంతవరకు మాత్రమే ప్రయోజనమని ఎక్కువ శాతం అనర్దమని, ఆరోగ్యాని హానికరమని తొలుసుకోవాలి. వీటి వలన ప్రమాధములు,పాపం,వ్యసనములు,చెడు కార్యములు పెరిగిపోయాయి గదా. దీని ద్వారా వచ్చె రోగాలు అతిభయంకరమైనవి. smart phone బారినపడిన వారికి తలనొప్పి, నిద్రలేమి, మెల్లకన్ను, మెదడులో చిన్న చిన్న కణతులు ఏర్పడతాయి. మనిషి సున్నితమైన నరాల వ్యవస్థ బలహీనపడడం వలన గుండె సంబందిత వ్యాధులు, మెడ,చెవి, మెదడు, మోచేయి మద్య నరాలు దెబ్బతింటాయి. ఈ smart phone ను ఎక్కువగా వాడే మగవారికి శుక్రకణాల ఉత్పత్తి తగ్గిపోతుంది. స్త్రీలకు అభార్షన్‌లు అయ్యే అవకాశం ఎక్కువ. చిన్నపిల్లలకు అసలు ఈ smart phone ను ఇవ్వకపోవడమే చాలా ఉత్తమము ఎందుకంటే వారికి మతిమరుపు, స్కిన్ క్యాన్సర్ లాంటి భయంకర వ్యాధులు రావచ్చు. ఈ smart phoneను వాడకం వలన మానవులందరిలో మెలొటిన్ హార్మోన్ తగ్గి శరీరంలో బ్రెస్ట క్యాన్సర్, ప్రేగు, నోటి క్యాన్సర్ లు వస్తాయి. గనుక ఈ smart phone ను ఎక్కడ మనిషి ఎక్కడ పెట్టుకున్నా ప్రమాధమే సుమా.

ఇది smart phone కాదు spot phone. దేవుడు ఇచ్చిన ఈ చక్కటి దేహమును, సున్నితమైన అవయవాలను పాడుచేయకుండా పవిత్రముగా కాపాడుకోవాలి గదా! ఉచితంగా ప్రకృతిని, అవయవాలను ఇచ్చిన దేవునికి మనమంతా ఆనందమును మిగిల్చేవారిగా ఉన్నామా! లేక ఆవేధనకు గురిచేసేవారిగా ఉన్నామో చెప్పండి మిత్రులారా. we can use your cell phone just few miniuts in a day. దేవుడిచ్చిన దేహమును పాడుచేయకూడదనే ఆవేధనను అర్దంచేసుకుంటారో, అపార్థం చేసుకుంటారో నిర్ణయం మీదే మిత్రులారా. (హెబ్రీ 5:14, ప్రసంగి 9:18, 7:17, కీర్తన 41:8, 1కొరింధీ15:33 ఇంకా మరెన్నో.)

# ఏ కూటములంటే ఆ కూటములకు వెళ్లొద్దు!

## మీటింగులు హంగామాలతో జరిపేందుకు అంత డబ్బెక్కడ నుంచి వచ్చింది?!

# విశ్వాసులూ..! ఆలోచించండి!


బ్రదర్ పి.జోషి
హైద్రాబాద్

● బైబిల్లో రాయబడిన సిద్దాంతములు తప్ప మానవుడు కల్పించిన పద్దతులలో ఎన్నడూ రాజీపడవద్దు. ఏ కూటములకంటే, ఆ కూటములకు వెళ్ళవద్దు. డబ్బులిచ్చి, లారీలు, బస్సులు పంపించే కూటములకు అసలు వెళ్ళవద్దు. దయచేసి నా మటవినండి. అంత డబ్బు ఖర్చు పెట్టడానికి ఆ డబ్బు ఎక్కడ నుంచి వారికి వచ్చింది? వారు ఆగర్భ శ్రీమంతులా? ఆ డబ్బుతో పేదవారికి సహాయము చేయవచ్చుకదా. ఆసుపత్రులకు కూడా వెళ్ళటానికి గతిలేక ఎంతోమంది మరణిస్తున్నారే అటువంటి వారికి సహాయము చేయవచ్చుకదా! ఎంతో తెలివితేటలు కలిగిన బిడ్డలు చదివించేవారు లేక, ఫీజులు కట్టలేక చదువులు మానివేస్తున్నారు. అటువంటి వారికి సహాయము చేయవచ్చుకదా! నశించు ఆత్మలను ప్రభువు దగ్గరకు నడిపించటానికి పల్లెలకు, తండాలకు వెళ్ళాలిగాని, వారికి డబ్బు ఇచ్చి సౌకర్యాలు కలిగించి నీ దగ్గరకు రప్పించుకుని సువార్త చెప్పడం(?) సరైన పద్దతికాదు. ప్రభువువారు గ్రామ గ్రామాలు కాలినడకను తిరిగారు ఆదిమ అపొస్తులులు, మిషనరీలు ప్రాణాలుత్యాగము చేసి సువార్తను ప్రకటించారు. వారి మాదిరిని అనుకరిద్దాం. తెలుగు రాష్ట్రంల్లోనే ఇంకా అనేక పల్లెలకు తండాలకు సువార్త వెళ్ళలేదు. అటువంటి ప్రాంతములకు వెళ్ళడానికి తీర్మానం చేసుకుందాం. వెళ్ళలేకపోతే వెళ్ళగలిగిన వారికి సహాయం చేద్దాం.

● దేవుని వాక్యముతో ఎక్కువ సమయం గడుపుదాం. ధ్యానిద్దాం. ప్రభువు దగ్గర నుండి సలహాలు తీసుకుందాము. దేవుని సన్నిధానములో ఎక్కువ సమయము గడుపుట ద్వారా ప్రభుని చిత్తము కనుగోవడానికి, ప్రభుని చిత్తప్రకారమే జీవించటానికి తీర్మానం చేసుకుందాం.

● యధార్థమైన దేవుని సేవను ప్రోత్సహిద్దాం. దేవుని భాగమును దేవునికివ్వటా నికి యధార్థతను కలిగియుందాము.

● చేతనయినంత వరకు పేదలకు, అనాధలకు, విధవరాండ్రకు తోడ్పడుదాం.

● ప్రభువు మన ఆయుష్షును ఓ సంవత్సరము పొడిగిస్తే, కనీసము ఒక వ్యక్తినయినా యధార్థముగా ప్రభువు దగ్గరకు నడిపిద్దాం.

● ఒకవేళ కుటుంబ జీవితములో శాంతి సమాధానములు లేకపోతే ప్రభువువారి పాదముల దగ్గర ప్రతి పాపాన్ని ఒప్పుకొని సరిపడి శాంతి సమాధానములతో జీవించటానికి తీర్మానం చేసుకుందాం. భార్య భర్తల జీవితంలో అక్రమ సంబంధములుంటే వాటిని విడిచిపెడ్తానని తీర్మానం చేయాలి.

భూలోకంలో జీవించినంత కాలము యధార్థముగా ప్రభువు కొరకు బ్రదుకుదాం. ఇరుకులో విశాలత, బలహీనతలో బలము ఇస్తూ తన పరిచర్యలో ఒక చిన్న పనిముట్టుగా వాడుకొంటున్న ఆ ప్రభువుకే ఘనత, మహిమ ప్రభావములు కలుగునుగాక. **(యేసు అనుచరులు పుస్తకంలో డా.పి.జోషి (హైద్రాబాద్) గారు రాసిన సంపాదకియంలో కొంత భాగాన్ని ప్రభువు (వాక్యం) లోమరింత బలపడేందుకు మీకిలా అందించాం -ఎడిటర్.)**

# క్రైస్తవంలో.. వివాహాలకు ఇబ్బందులెదుర్కొంటున్న కాపు, కమ్మ, రెడ్డి తదితర కులాలు?!

క్రీస్తునంగీకరించిన కాపు, కమ్మ, రెడ్డి తదితర కులాల వారు వివాహ సమయంలో అనేక ఇబ్బందులెదుర్కొంటున్న వైనాలు కనబడుతున్నాయి.. వినబడుతున్నాయి. అందుక్కారణం – ఏ కులం నుంచి క్రీస్తుని అంగీకరించి వచ్చారో అదే కులానికి చెందిన వారినే కోరుకోవడమే కాగలదు. క్రీస్తునంగీకరించిన వారికి కులాలతో పనిలేదన్నది అందరికీ తెలిసిందే. అయితే ఆ సంగతిని ఆ యా కులాల నుంచి వచ్చినవారికి సరైన విధాన బోధించే విధానంలో పాస్టర్లు అనేకసార్లు అనేకచోట్ల ఫెయిలౌతున్నారు. అందువల్ల ఆ యా కులాల వారికి వివాహ సమయాల్లో అనేక ఇబ్బందులెదుర్కొంటున్నారన్నది గమనార్హం. అందులో ఒకటి – క్రీస్తుని నమ్మిన మీ ఇంటే వివాహాలకు ఇబ్బందులు ఎదురగుట చూస్తున్నాం. ఇక మేము క్రీస్తును నమ్మితే మా పరిస్థితీ అలానే కాగలదని పైన చెప్పబడిన కులాల నుంచి క్రీస్తుని నమ్మనివారు అనేకచోట్ల ఆ యా కులాలవారిని ప్రశ్నిస్తున్నారని తెలుస్తోంది. అది ఓ రకంగా క్రీస్తుని నమ్మడానికి ఆటంకంగా పరిణమించుట బాధాకరం. అవునో కాదో ఆలోచించాలి! ఈ పరిస్థితి సంఘంలోనుంచి పోవాలి!!

## దీనికి పరిష్కారం?

**"పాస్టర్లు తమ సంఘాల్లోనున్న ఆ యా కులాల కుటుంబీకులను ఇతర చోట్ల ఉన్న పాస్టర్లకు తెలుపుతూ సాగడమే"!** అందు సొంతలాభాపేక్ష ఉండకుండేట్లు చూసుకోవాల్సిన బాధ్యత మాత్రం పాస్టర్లదే. పాస్టర్లు చాలాచోట్ల మ్యారేజీ బ్రోకర్లకంటే హీనంగా ప్రవర్తిస్తుంటారనీ వింటున్నాం. ఇది కడు దౌర్భాగ్యం. అలాంటి పాస్టర్లవల్లే సంఘాల్లో ఇలాంటి అనేక పరిస్థితులు దాపురిస్తున్నాయన్న చర్చలూ వినబడుతుంటాయి. అయినా అటువంటి పాస్టర్లు మార్పు చూపట్లేదని తెలుస్తోంది. యేసు మనల్ని పిలిచింది సువార్త ప్రకటించమని. పెల్లిళ్ల బ్రోకర్లుగా మారమని గాని, ఆ విధంగా బ్రతుకీడ్చమని గాని కాదంటున్నారు వాక్యంలో పట్టున్నవారు.

నిస్వార్థపరులైన సేవకులు తక్కువగా ఉండటంవల్లే ఈ పరిస్థితి అంటున్నారు క్రైస్తవంలో అనేకమంది పెద్దలు. పాస్టర్లు విశ్వాసులయొద్ద 'కాపరి' వలే ఉండాలి. వారిని కాయాలి. విశ్వాసుల కుటుంబాలో ఏ సమయానికి ఏవి జరగాలో అవి ఆ సమయాల్లోనే జరిగేట్లు చూడాలి.. జరగాలి. అది కాయుటలో ఓ భాగమివ్వాలి. అలాంటి సంఘాల కాపర్లనే నిఖార్సైన సేవకులని గుర్తించండని హితవుపలికే పెద్దల మాట ఎన్నదగిందే. ఆ మాట అటు విశ్వాసులకు, ఇటు పాస్టర్లకు, ఈమధ్యే కొత్తగా పుట్టుకొచ్చే క్రైస్తవ నాయకులనిపించుకొంటున్న వారికీ వర్తిస్తుందని క్రైస్తవులైన వారందరూ ఎరగాలంటున్నారు వాక్యాన్ని తమ జీవనంలో చూపేవారు. అవునోకాదో ఆలోచించాలి. అవునంటే ఇకపైనైనా కాపర్లు సంఘస్తులను వాక్యానుసారం కాయాలి.. మేపాలి. అపుడేలోటూ సంఘాల్లో కనబడదు. అలాంటి సంఘాల పాస్టర్లు, విశ్వాసుల కుటుంబాలే సమాజానికి అవసరం. అవే సమాజాన్ని ప్రభావితం చేయగలవు. యేసుక్రీస్తు మహిమను తమలో లోకానికి చూపగలవు. ఏమంటారు? దీనిపై మీ స్పందనా తెలిపే అవకాశం ఉంది. తప్పక రాయండి

– **బ్రదర్ వైకెయార్,** హోలీ బైబ్లిసిస్ట్.

2018 ఏప్రిల్ 1-15

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



# ప్రార్థన లేమి



డా.జాయ్ చెరియన్
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైద్రాబాద్)

'ప్రార్థన లేమి' అంటే ప్రార్థన చేయకపోవడము అని అర్థము. ప్రార్థన చేయకపోవడము కూడ పాపముగా పరిగణింపబడుతుంది. మీ నిమిత్తము నేను ప్రార్థన చేయకుంటే దేవునికి విరోధముగా పాపము చేసినవాడనవుతానని సమూయేలు ప్రవక్త అంటున్నాడు.

"నామట్టుకు నేను మీ నిమిత్తము ప్రార్థన చేయుట మానుటవలన యెహోవాకు విరోధముగ పాపము చేసినవాడనగుదును. అది నాకు దూరమగును గాక." – 1 సమూ.12:33

'ప్రార్థన' అనేది మానవుని దేవునితో కలుపుతుంది. నీవు దేవునితో మాట్లాడాలన్నా, దేవుడు నీతో మాట్లాడాలన్నా ప్రార్థనే మార్గమైయున్నది. దేవుడు మానవునితో సహవాసము కలిగియుండాలని ఆశించి మానవుని సృష్టించాడు. కాని మానవుడు దేవుని మాటకు అవిధేయుడై పాపము చేసి దేవునితో సహవాసము కోల్పోయాడు. యేసుక్రీస్తు సిలువ మరణము ద్వారా తిరిగి మనము తండ్రియైన దేవున్ని అబ్బా, తండ్రీ అని మొఱ్ఱపెట్టడానికి ఆయనతో సహవాసము చేయడానికి మార్గము ఏర్పడింది. కాబట్టి ప్రతి విశ్వాసి ప్రార్థన చేయాలి. ప్రార్థనే దేవుని ఆశీర్వాదములను దింపుతుంది. ప్రార్థించేవారు పాపము చేయలేరు; పాపము చేసేవారు ప్రార్థించలేరు. ప్రార్థన నిన్ను పవిత్రునిగా ఉంచుతుంది.

యేసుప్రభువు శరీరధారిగా ఈ లోకములో ఉన్నప్పుడు ప్రతి విధమైన ప్రార్థన చేసాడు. పెందలకడనే, ఇంకా చీకటిగా ఉన్నప్పుడే అరణ్య ప్రదేశమునకు వెళ్లి తండ్రియైన దేవునికి ప్రార్థన చేసాడు. మధ్యాహ్నము వేళ ప్రార్థించాడు. సాయంకాలము వేళ జనసమూహములను పంపివేసి, శిష్యులను వీడ్కొలిపి కొండ ప్రాంతమునకు వెళ్లి ఏకాంతముగా ప్రార్థన చేసేవాడు. రాత్రంతా ప్రార్థనలో గడిపేవాడు. నలువది దినములు ఉపవసించి ప్రార్థించాడు. సిలువ మరణమునకు ముందు గెత్సేమనే తోటలో వేదనతో ప్రార్థించాడు. తన చెమట రక్తబిందువులుగా మారునంతగా దు:ఖాక్రాంతుడై, చింతాక్రాంతుడై ప్రార్థించాడు. యేసుప్రభువే ఇంతగా ప్రార్థన చేస్తే మనమెంతగా ప్రార్థన చేయాలి. పరిశుద్ధుడైన ప్రభువుకే ప్రార్థన అవసరమైతే నీకు నాకు మరియెంతగానో అవసరమైయుంది. కాబట్టి విశ్వాసులు ప్రతి విధమైన ప్రార్థన చేయాలి. ప్రభువు యొక్క ప్రార్థనా జీవితము మనకు మాదిరిగా ఉంది.

విశ్వాసులు అన్నిటికి సమయము కేటాయిస్తారు గాని ప్రార్థనకు సమయము కేటాయించరు. సాతానుడు నీ ప్రార్థనా సమయమును ఏదో విధముగా దొంగిలిస్తాడు. కాబట్టి మెలకువ కలిగి ప్రతి సమయములో ప్రతి విధమైన ప్రార్థన చేయాలి. సాతానుని జయించాలి. ప్రార్థన చేస్తే దేవుడు శోధనలలో నుండి కీడు నుండి తప్పిస్తాడు. ప్రార్థన ద్వారా దేవునితో ఎల్లప్పుడు సహవాసము కలిగియుండాలి. మనము సుఖముగా నెమ్మదిగా బ్రదుకు నిమిత్తము మనుష్యులందరి కొరకు ప్రార్థన చేయాలని అపొ.పౌలు వ్రాస్తున్నాడు.

"మనము సంపూర్ణభక్తియు మాన్యతయు కలిగి, నెమ్మదిగాను సుఖముగాను బ్రదుకు నిమిత్తము, అన్నిటికంటె ముఖ్యముగా మనుష్యులందరి కొరకును రాజుల కొరకును అధికారులందరి కొరకును విజ్ఞాపనములును ప్రార్థనలును యాచనలును కృతజ్ఞతాస్తులును చేయవలెనని హెచ్చరించు చున్నాను. ఇది మంచిదియు మన రక్షకుడగు దేవుని దృష్టికి అనుకూలమైనదియునై యున్నది." –1తిమోతి 2:1–3

పాత నిబంధన కాలములో ప్రధానయాజకులు ధర్మశాస్త్ర ప్రకారము ప్రజలందరి పాపప్రాయశ్చిత్తము కొరకు సంవత్సరమునకు ఒకసారి అతి పరిశుద్ధ స్థలమునకు వెళ్లి బలులు అర్పించేవారు. విజ్ఞాపనలు చేసేవారు. కాని యేసుప్రభువు సిలువమరణము ద్వారా ఎవరైనా ఎప్పుడైనా తండ్రియైన దేవుని చేరడానికి మార్గం ఏర్పడింది. ఆయన ఒక్కసారే తన్నుతాను బలిగా అప్పగించుకొని ఆయన రక్తము ద్వారా అతి పరిశుద్ధ స్థలములో ప్రవేశము కల్పించాడు. కాబట్టి ధైర్యముగా నీవు దేవుని కృపాసనము చేరాలి. ఇక యాజకులు, ప్రధాన యాజకులద్వారా కాక నీవు నేరుగా దేవుని సన్నిధానమునకు చేరుకోవచ్చు.

"సహోదరులారా, యేసు మనకొరకు ప్రతిష్ఠించిన మార్గమున, అనగా నూతనమైనదియు, జీవముగలదియు, ఆయన శరీరము అను తెరద్వారా యేర్పరచబడినదియునైన మార్గమున, ఆయన రక్తమువలన పరిశుద్ధస్థలమునందు ప్రవేశించుటకు మనకు ధైర్యము కలిగియున్నది గనుకను, దేవుని యింటిపైన మనకు గొప్ప యాజకుడున్నాడు గనుకను, మనస్సాక్షికి కల్మషము తోచకుండునట్లు ప్రోక్షింపబడిన హృదయములు గలవారమును, నిర్మలమైన ఉదకముతో స్నానముచేసిన శరీరములు గలవారమునైయుండి, విశ్వాస విషయములో సంపూర్ణ నిశ్చయత కలిగి, యథార్థమైన హృదయముతో మనము దేవుని సన్నిధానమునకు చేరుదము." – హెబ్రీ 10:19–22

మనము శ్రమలలో, సమస్యలలో, వ్యాధి బాధలలో, భయముతో, కలవరముతో కృంగిపోయే అవసరము లేదు. ధైర్యముతో దేవుని కృపాసనము చేరి ప్రార్థన చేయాలి. విశ్వాసమందు సంపూర్ణ నిశ్చయత కలిగియుండాలి. మన బలహీనతలయందు మనతో సహానుభవము కలిగియున్న యేసుప్రభువు తప్పకుండ నీకు సహాయము చేసి నిన్ను కనికరిస్తాడు. దేవుడు తనకు ప్రార్థన చేయువారందరికి కృప చూపుటకు ఐశ్వర్యవంతుడైయున్నాడు.

"ఆకాశమండలముగుండ వెళ్లిన దేవుని కుమారుడైన యేసు అను గొప్ప ప్రధానయాజకుడు మనకు ఉన్నాడు గనుక మనము ఒప్పుకొనినదానిని గట్టిగా చేపట్టుదము. మన ప్రధానయాజకుడు మన బలహీనతలయందు మనతో సహానుభవము లేనివాడు కాడు గాని, సమస్త విషయములలోను మనవలెనే శోధింపబడినను, ఆయన పాపము లేనివాడుగా ఉండెను. గనుక మనము కనికరింపబడి సమయోచితమైన సహాయముకొరకు కృప పొందునట్లు ధైర్యముతో కృపాసనమునొద్దకు చేరుదము." – హెబ్రీ 4:14–16

ప్రార్థన చేసేవారు విశ్వాసము కలిగియుండాలి. దేవుని యొద్దకు వచ్చువారు దేవుడు ఉన్నాడని నమ్మాలి. తనను వెదకువారికి తప్పక ఫలము దయచేస్తాడని నమ్మాలి. విశ్వాసము నీలో లేకుంటే ఏదీ పొందలేవు.

"విశ్వాసములేకుండ దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము; దేవునియొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను గదా."

– హెబ్రీ 11:6

నీవు దేవునియందు విశ్వాసముంచి ఆయన శక్తిపై ఆధారపడాలి. దేవుని ఆత్మచేత నడిపింపబడాలి. నీవు ఆయనయందు నిలిచియుండి ఆయన మాటలతో నీ హృదయము నింపుకొని ప్రార్థన చేసినప్పుడు నీ కార్యములన్నీ ఫలభరితమవుతాయి. ప్రార్థన చేయకుండ ఉంటే శోధనలో పడిపోతావు. శోధనలో పడకుండునట్లు మెలకువగలిగి ప్రార్థించాలి. ప్రార్థన అనేది సాతానుని జయించే శక్తి కలిగిన ఆయుధము. ఒక బలహీనుడు మోకరించి ప్రార్థిస్తే సాతానుడు గడగడమని వణికిపోతాడు. కాబట్టి విశ్వాసులు ఎల్లప్పుడూ ప్రార్థన చేయాలి. నీవు ప్రార్థన చేస్తున్నావంటే నీ శక్తి మీద ఆధారపడకుండ దేవుని శక్తిపై ఆధారపడుతున్నావని లోకమునకు తెలియజేస్తున్నావు. నాకే జ్ఞానము, శక్తి సామర్థ్యములున్నాయి; నన్ను మించినవారు లేరనుకుంటే జీవితంలో ఓడిపోతావు. పాత నిబంధన కాలములో దేవునిశక్తిని ఆశ్రయించిన రాజులందరు వర్ధిల్లారు. స్వశక్తి మీద ఆధారపడినవారు, విగ్రహము తట్టు తిరిగినవారు నశించిపోయారు.

"ఆసా తన యేలుబడియందు ముప్పది తొమ్మిదవ సంవత్సరమున పాదములలో జబ్బుపుట్టి తాను బహు బాధపడినను దాని విషయములో అతడు యెహోవాయొద్ద విచారణచేయక వైద్యులను పట్టుకొనెను. ఆసా తన పితరులతోకూడ నిద్రించి తన యేలుబడియందు నలువది యొకటవ సంవత్సరమున మృతినొందగా... అతడు తన కొరకై తొలిపించుకొనిన సమాధియందు అతని పాతిపెట్టిరి." – 2 దినవృ.16:12–14

జబ్బులు అందరికీ వస్తాయి. ఎవరికి రావు చెప్పండి? కాని నీ రోగములో నీవు దేవుని ఆశ్రయించాలి. నీ సృష్టికర్తవైపుకు తిరిగి ప్రార్థించినప్పుడు దేవుడు స్వస్థపరుస్తాడు. ఇక్కడ ఆసా రాజు వైద్యులను పట్టుకున్నాడు. వైద్యులు దగ్గరకు వెళ్లవద్దని కాదుగాని అంతకంటే ముందు నీ ప్రాణమునకు ఆయుష్షుకు మూలమైన దేవునికి ప్రార్థన చేయాలి. దేవుని కృపలేనిదే ఏ స్పెషలిస్టు కూడ ఏమీ చేయలేడు. దేవుడే నీ ప్రాణమును కాపాడువాడు. నీ ప్రాణము దేవుని చేతిలో ఉన్నదనే సంగతి మరచిపోకూడదు. ఆసా రాజు దేవుని ఆశ్రయించకుండ వైద్యుల నాశ్రయించి మృతినొందాడు. హిజ్కియా రాజుకు కూడ మరణకరమైన రోగము వచ్చింది. యెషయా ప్రవక్త వచ్చి నీవు మరణమైపోతావు నీ ఇల్లు చక్కబెట్టుకోమని చెప్పినప్పుడు హిజ్కియా రాజు దేవుని ఆశ్రయించాడు. కన్నీళ్లతో దేవునికి ప్రార్థన చేస్తాడు. నీ సన్నిధిలో నేను ఏ విధముగా యథార్థముగా నడుచుకున్నానో జ్ఞాపకము చేసుకోమంటాడు. దేవుడు హిజ్కియాను జ్ఞాపకము చేసికొని అతని మీద కనికరపడి అతని ఆయుష్షును 15 సంవత్సరాలు పొడిగించాడు (వా.భా 2 రాజులు 20వ అధ్యాయము). నీ ప్రాణమునకు దీర్ఘాయుష్షునకు మూలమైన దేవుని ఆశ్రయించాలి. ఆరోగ్యము కావాలన్నా, వ్యాధులనుండి విడిపింపబడాలన్నా స్వస్థత పొందాలన్నా, దీర్ఘాయుష్షు కావాలన్నా దేవునికి ప్రార్థన చేయాలి.

కొందరు దేవుని ఆశ్రయించకుండ ప్రార్థన చేయకుండ మంత్ర తంత్ర చీకటి శక్తులను ఆశ్రయిస్తుంటారు. రక్షింపబడిన దేవుని బిడ్డలు కూడ జీవము గల దేవుని విడచి ఇలాంటి పనులు చేయడము ఎంత సిగ్గుచేటు. ఇట్టి వారివలన అన్యజనులలో దేవుని నామము దూషింపబడుతుంది. అట్టివారికి దేవుని శిక్ష తప్పదని మరచిపోవద్దు.

"యెహోవా ఆజ్ఞ గైకొనక ఆయన దృష్టియెదుట ద్రోహము చేసినందుకును, యెహోవా యొద్ద విచారణచేయక కర్ణపిశాచముల యొద్ద విచారణచేయుదానిని వెదకినందుకును సౌలు హతమాయెను."

– 1 దినవృత్తా.10:13

సౌలు దేవుని సహాయము వేడుకొనలేదు. తన భవిష్యత్తు గురించి కర్ణపిశాచముల యొద్ద విచారణ చేసి మరణమయ్యాడు. ఈనాడు విశ్వాసులు దేవుని ఆశ్రయించి దేవుని సన్నిధిలో ప్రార్థన చేయకుండ సమస్యల పరిహారము కొరకు సులభమైన మార్గములు వెదకుతున్నారు. సోదెగాండ్రతట్టు, అబద్ధ ప్రవక్తలతట్టు తిరుగుతున్నారు. తమ భవిష్యత్తు ఏమవుతుందో ప్రవచనము చెప్పమంటు మోసగాండ్రను ఆశ్రయిస్తున్నారు. వెంటనే (ఇన్‌స్టంట్‌గా) ఏదో జరిగిపోవాలి అని ఆశిస్తున్నారు. ఇటువంటి వారు ఏమీ పొందలేరు. యెహోవాను విడచి వేరొకని ఆశ్రయించేవారికి శ్రమలు విస్తరిస్తాయి. దేవుని శిక్ష, శాపము, కీడు వారి మీదకు వస్తుంది.

దేవుని ఆశ్రయించాలి. ఆయన కృపకొరకు కనిపెట్టాలి. విశ్వాసముతో ప్రార్థించాలి. అట్టివారిని దేవుడు కనికరిస్తాడు. దేవుడు నరుల కాలిసత్తువయందు గుఱ్ఱముల బలముయందు ఆనందించడు గాని ఆయన కృప కొరకు కనిపెట్టుకొనే వారియందు ఆనందిస్తాడు.

సృష్టిలో చూస్తే ఏదీ ఉన్నపాటున జరిగిపోలేదు. ప్రతి దానికి సమయముంటుంది. రైతు భూమిని సేద్యపరచి విత్తనములు చల్లి నీరు కట్టి ఎరువువేసి కాపుకాస్తు పంట కొరకు ఎదురుచూస్తుంటాడు. ఓపికతో కనిపెడతాడు. అలాగుననే విశ్వాసులు ప్రార్థనయందు పట్టుదల కలిగియుండాలి. ప్రార్థనకు జవాబు ఆలస్యమైనా ఓపికతో నిరీక్షణ కలిగి కనిపెట్టాలి. నీవు దేవుని సన్నిధిలో చేసే ఏ ప్రార్థన వ్యర్థముగా పోదు. ప్రతి ప్రార్థనకు దేవుడు తగిన సమయమందు తప్పక జవాబు అనుగ్రహిస్తాడు. కాబట్టి విసుకక నిత్యము ప్రార్థన చేయాలి. దివారాత్రులు దేవునికి మొఱ్ఱపెట్టేవారికి దేవుడు

IIలో

# తెలుసుకుందాం! ★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును

## సైన్స్

- భూకేంద్ర సిద్ధాంతాన్ని ప్రతిపాదించినది టాలమి.
- నెబ్యూలార్ పరికల్పనను ప్రతిపాదించినది లాప్లెస్.
- భూమికి దగ్గరగా ఉన్న నక్షత్రం సూర్యుడు.
- హేలీ తోకచుక్క 2062 సంవత్సరంలో తిరిగి భూ సమీపానికి వస్తుంది.
- ఇటీవల ఉల్కాపాతం (2004) స్విఫ్టటిల్ అనే తోకచుక్కవల్ల జరిగింది.
- మొదటి అంతరిక్ష యాత్రికుడు డెనిస్‌టిటో.
- అత్యధిక పరిభ్రమణ కాలం కలిగిన గ్రహం ఫ్లూటో.
- నెప్ట్యూన్ అనేగ్రహం తన కక్ష్యను అతిక్రమించడం జరిగింది.
- భ్రమణ, పరిభ్రమణ కాలాలలో ఒకటిగా ఉన్నది చంద్రుడు.
- భూమి యొక్క ఆకారం ఆరంజ్ పండులాగ కన్పిస్తుంది.
- కేసిని ఉపగ్రహ వాహక నౌక శని గ్రహ పరిశోధనకు ఉద్దేశించినది.
- అతి తక్కువ ఉష్ణోగ్రత కలిగిన గ్రహం నెప్ట్యూన్.
- ఖగోళాలలో దూరాలను కొలవడానికి ఉపయోగించిన ప్రమాణం ఆంగ్‌స్ట్రామ్ యూనిట్.
- భూమధ్యరేఖ చుట్టుకొలత 24,814 మైళ్ళు.
- భూమి యొక్క వయస్సు 4.6 బిలియన్ సంవత్సరాలు.
- అత్యధిక ఉష్ణోగ్రత కలిగిన గ్రహం శుక్రుడు.
- సూర్యునికి అతి దగ్గరగా ఉన్న గ్రహం బుధుడు.

## భారతీయం

- డాల్ సరస్సు జమ్ము కాశ్మీరులో ఉంది.
- భారతదేశంలో నీటిపారుదల సౌకర్యాలు అత్యధికంగా బావులు భూగర్భజలాలు ద్వారా లభిస్తాయి.
- సర్దార్ సరోవర్ ప్రాజెక్ట్ నర్మదా నదిపై నిర్మించారు.
- కలకత్తా రేవు పరిరక్షణకు సంబంధించిన బ్యారేజి ఫరక్కా బ్యారేజి.
- కేంద్ర జలసంఘాన్ని 1945లో స్థాపించారు.
- సంకోశ్ బహుళార్థ సాధక ప్రాజెక్ట్ భూటాన్ దేశంలో ఉంది.
- ప్రపంచంలో అతి పొడవైన బహుళార్థ సాధక ప్రాజెక్ట్ హీరాకుడ్ ప్రాజెక్ట్.
- దేశంలో కాలువల ద్వారా ఎక్కువగా వ్యవసాయ భూములకు నీటి వసతులున్న రాష్ట్రం ఉత్తరప్రదేశ్.
- దేశంలో నీటివనరుల సాంద్రత అధికంగా ఉన్న రాష్ట్రం పంజాబ్.
- భారతదేశంలో వరిని అత్యధికంగా ఉత్పత్తి చేసే రాష్ట్రం పశ్చిమబెంగాల్.
- భారతదేశంలో కేంద్ర వరి పరిశోధనా సంస్థ ప్రధాన కేంద్రం కటక్ లో ఉంది.
- భారతదేశంలో గోధుమను ఉత్తరప్రదేశ్‌లో ఎక్కువగా ఉత్పత్తి చేస్తారు.
- సుగంధ ద్రవ్యాల ఉద్యానవనం అని కేరళ రాష్ట్రాన్ని పిలుస్తారు.

## జి.కె.

- ప్రపంచంలో ఎత్తయిన కోటోపాక్సి అగ్నిపర్వతం ఈక్వెడార్ (ఆండిస్) దేశంలో ఉంది.
- భూమిపై నివసించే జంతువులలోకెల్లా అతి పెద్ద జంతువు ఆఫ్రికన్ ఏనుగు.
- భూమిపై నివసించే జంతువులలోకెల్లా అతి వేగరంగా పరిగెత్తే జంతువు చిరుతపులి.
- వైశాల్యపరంగా ప్రపంచంలోకెల్లా అతి పెద్ద నగరం లండన్.
- ప్రపంచంలో జనాభాపరంగా అతి పెద్దదేశం చైనా.
- వైశాల్యపరంగా మనదేశంలోకెల్లా పెద్ద జిల్లా లధక్.
- మనదేశంలో పెద్ద గుమ్మటస్థూపమైన గోల్‌గుంబజ్ బీజాపూర్ (కర్ణాటక) లో కలదు.
- మనదేశంలో వేగంగా నడిచే శతాబ్ది ఎక్స్‌ప్రెస్ న్యూఢిల్లీ భోపాల్ నగరాల మధ్య నడుస్తుంది.
- మనదేశంలో ఎత్తైన బాక్రానంగల్ ఆనకట్ట సట్లెజ్ నదిపై నిర్మితమైంది.
- ప్రపంచంలో పెద్ద ద్వీపకల్పం అరేబియా ద్వీపకల్పం.
- ప్రపంచంలో పెద్దదైన బ్రిటిష్ మ్యూజియమ్ లండన్‌లో ఉంది.
- మనదేశంలో పెద్దదైన ఉలార్ సరస్సు కాశ్మీర్ రాష్ట్రంలో ఉంది.
- ప్రపంచంలో ఎత్తయిన టిటికా సరస్సు బొలీవియా దేశంలో ఉంది.



**హైందవులు కోపోద్రిక్తులయ్యే విధంగా ప్రసంగాలు చేస్తున్న వై.విజయ్ కుమార్?!**

(రావులపాలెం/ హైద్రాబాద్)

**వివరాలు రాబోవు 'క్రైస్తవనాడు'ల్లో**

# ప్రార్థన లేమి

(I తరువాయి) తప్పక న్యాయము చేస్తాడు. ప్రార్థన చేయకుంటే నష్టపోయేది నీవే.

"మీరు శోధనలో ప్రవేశించకుండునట్లు ప్రార్థనచేయుడని చెప్పి వారి యొద్దనుండి రాతివేత దూరము వెళ్లి మోకాళ్లూని తండ్రీ, యీ గిన్నె నా యొద్దనుండి (తొలగించుటకు) నీ చిత్తమైతే తొలగించుము అయినను నా యిష్టముకాదు, నీ చిత్తమే సిద్ధించును గాక అని ప్రార్థించెను. అప్పుడు పరలోకమునుండి యొకదూత ఆయనకు కనబడి ఆయనను బలపరచెను. ఆయన వేదనపడి మరింత ఆతురముగా ప్రార్థన చాలించి లేచి తన శిష్యులయొద్దకు వచ్చి వారు దు:ఖముచేత నిద్రించుట చూచి మీరెందుకు నిద్రించుచున్నారు? శోధనలో ప్రవేశించకుండునట్లు లేచి ప్రార్థనచేయుడని వారితో చెప్పెను." – లూకా 22:40-46

శ్రమలలో ముందుకు వెళ్లలేని స్థితిలో, ఎటూ దిక్కుతోచని పరిస్థితిలో దేవునికి ప్రార్థన చేయాలి. అప్పుడు పరలోకము నుండి దూతలు దిగివచ్చి నీకు సహాయము చేసి నిన్ను బలపరుస్తారు. సిలువ మరణము ఎదుర్కొనక ముందు యేసుప్రభువు తండ్రియైన దేవునికి ప్రార్థన చేసాడు. ఆయన వేదన పడి మరింత ఆతురముగా ప్రార్థన చేసినప్పుడు ఆయన చెమట నేలను పడుచున్న రక్త బిందువులవలె ఆయెను. అప్పుడు పరలోకము నుండి దూత దిగివచ్చి ఆయనను బలపరచింది. కాబట్టి విశ్వాసులు ప్రతి సమస్యలో ప్రార్థన చేయాలి. మీరు శోధనలో ప్రవేశించకుండ మెలకువ కలిగి ప్రార్థించుమని ప్రభువు శిష్యులతో చెప్పాడు.

"ఆయన మరల శిష్యులయొద్దకు వచ్చి, వారు నిద్రించుట చూచి – ఒక గడియయైనను నాతోకూడ మేల్కొనయుండలేరా? మీరు శోధనలో ప్రవేశించకుండునట్లు మెలకువగా ఉండి ప్రార్థనచేయుడి." – మత్తయి 26:40,41

నీ కుటుంబము మీదకు కీడు రాకుండ, పిల్లలు దారితప్పకుండ, పాపములో శోధనలో పడకుండునట్లు మెలకువ కలిగి ప్రార్థించాలి. ప్రార్థించినప్పుడే శోధనలను తట్టుకొని నిలబడగలవు. ప్రార్థన విశ్వాసికి ఊపిరిగా మారిపోవాలి. నీవు ఏ పనిచేస్తున్నా నీ అంతరంగములో ప్రార్థన చేస్తూ ఉండాలి.

ప్రార్థన వలననే సంఘము ఉద్భవించింది. యేసుక్రీస్తు సిలువ మరణం పొంది పునరుత్థానుడైన తరువాత పరలోకమునకు ఆరోహణమైపోతున్నప్పుడు – పరిశుద్ధాత్మ కొరకు కనిపెట్టి ప్రార్థన చేసి శక్తి పొంది సేవ చేయుమని శిష్యులకు ఆదేశించాడు. శిష్యులు, కొందరు స్త్రీలు ఎడతెగక ఏకమనస్సుతో మేడగదిలో ప్రార్థన చేస్తు పరిశుద్ధాత్మ కొరకు కనిపెట్టారు. పెంతెకోస్తు దినమున పరిశుద్ధాత్మతో నింపబడ్డారు. నీవు పరిశుద్ధాత్మ పొందాలంటే ప్రార్థన చేయాలి.

"వీరందరును, వీరితో కూడ కొందరు స్త్రీలును, యేసు తల్లియైన మరియయు ఆయన సహోదరులును ఏకమనస్సుతో ఎడతెగక ప్రార్థన చేయుచుండిరి." – అపొ.కా. 1:14

పరిశుద్ధాత్మతో నింపబడకుండ దైవకార్యములు చేయలేము. పేతురు, యోహానులు పరిశుద్ధాత్మను పొందిన తరువాత శక్తివంతమైన పరిచర్య చేసారు. పుట్టినది మొదలుకొని కుంటివాడైన వానితో – వెండి బంగారములు మా యొద్ద లేవుగాని నజరేయుడైన యేసు నామములో లేచి నడువుమనగానే వాడు దిగ్గున లేచి నడిచాడు. పరిశుద్ధాత్మతో నిండుకొని వాక్యము బోధించినప్పుడు 5,000 మంది సంఘమునకు చేర్చబడ్డారు. ఆదిమ సంఘము ఆలాగున ప్రారంభమయింది. అద్భుతములు, శక్తి కార్యములు, స్వస్థతలు, దైవకార్యములు జరగాలంటే ప్రార్థన ఎంతో అవసరము. నీవు ప్రార్థన చేస్తున్నావంటే దేవుని ఘనపరుస్తున్నావని అర్థము. దేవుడు తన్ను ఘనపరచేవారిని తప్పక ఘనపరుస్తాడు. ప్రార్థన చేస్తున్నావంటే దేవుడు సర్వశక్తి కలిగినవాడని, ఆయనకు అసాధ్యమైనది ఏదీ లేదని, ఆయన ప్రతి కార్యము సఫలపరుస్తాడని విశ్వసిస్తున్నావు అని అర్థము. కావున విశ్వాసి ప్రార్థన జీవితము కలిగియుండాలి.

"విశ్వాసమూలమున మనము నీతిమంతులుగా తీర్చబడి, మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగియుందము మరియు ఆయనద్వారా మనము విశ్వాసమువలన ఈ కృపయందు ప్రవేశముగలవారమై, అందులో నిలిచియుండి, దేవుని మహిమను గూర్చిన నిరీక్షణనుబట్టి అతిశయపడుచున్నాము." – రోమా 5:1,2

యేసు ప్రభువును సొంత రక్షకునిగా స్వీకరించిన వారికి తండ్రితో సమాధాన బంధము ఏర్పడుతుంది. దేవునితో సహవాసము కలిగియున్నప్పుడు దేవుని కృపను పొందుతావు. ప్రార్థన అంటే విశ్వాసికి దేవునితో ఉన్న బంధమైయున్నది. పరిశుద్ధుల ప్రార్థనలు దేవుని సన్నిధిలో ధూపార్తిగా నిలబడియుంటాయి. అందుకే విశ్వాసి తప్పకుండ ప్రార్థన చేయాలి.

ఇతరుల రక్షణార్థము నీవు చేసే ప్రార్థనలు దేవుడు వింటాడు. దేవుడు ఇశ్రాయేలు ప్రజలనందరిని నశింపజేస్తానన్నప్పుడు దేవుని ఉగ్రత వారిపైకి రాకుండునట్లు మోషే దేవుని సన్నిధిలో అడ్డుపడి వారికొరకు విజ్ఞాపన చేసినప్పుడు దేవుడు మనస్సు మార్చుకున్నాడు.

"ఎఱ్ఱ సముద్రమునొద్ద భయము పుట్టించు క్రియలను చేసిన తమ రక్షకుడైన దేవుని మరచిపోయిరి. అప్పుడు ఆయన – నేను వారిని నశింపజేసెదననెను. అయితే ఆయన – వారిని నశింపజేయకుండునట్లు ఆయన కోపము చల్లార్చుటకై ఆయన ఏర్పరచుకొనిన మోషే ఆయన సన్నిధిని నిలిచి అడ్డుపడెను." – కీర్తనలు 106:22,23

నీ కుటుంబముపైకి దేవుని శిక్ష రాకుండునట్లు దేవుని సన్నిధిలో నీవు అడ్డుపడి ప్రార్థించాలి. నీ కుంటుంబములో భర్త, పిల్లలు పాపములో జీవిస్తుంటే వారి రక్షణార్థము నీవు ప్రార్థణ చేయాలి. అబీగయిాలు భర్త నాబోతు దుర్మార్గుడు, మోటు ప్రవర్తన కలిగినవాడు, త్రాగుబోతు. అతను చేసిన పాపములను క్షమింపుమని అబీగయిాలు దావీదు యొద్ద ప్రాధేయపడుతుంది. దావీదు అందునుబట్టి జాలితో ఆ కుటుంబమును హతమార్చకుండ మనస్సు మార్చుకున్నాడు.

దేవుడు నీనెవె పట్టణమును నాశనం చేయడానికి సిద్ధపడినప్పుడు ప్రజలందరు తగ్గించుకొని ఉపవాసముండి ప్రార్థించినప్పుడు దేవుడు వారికి చేయనుద్దేశించిన కీడు చేయకుండ మనస్సు మార్చుకున్నాడు. కావున నీ కుటుంబము మీదకు కీడు రాకుండ దేవుని కనికరము పొందాలంటే తప్పకుండ ప్రార్థన చేయాలి. ప్రార్థన చేసే అలవాటు ఒకవేళ లేకుంటే ప్రార్థన చేయడము అలవాటుగా చేసుకోవాలి.

"ఇప్పుడైనను మీరు ఉపవాసముండి కన్నీరు విడుచుచు దు:ఖించుచు మన:పూర్వకముగా తిరిగి నాయొద్దకు రండి. ఇదే యెహోవా వాక్కు. మీ దేవుడైన యెహోవా కరుణావాత్సల్యముగలవాడును, శాంతమూర్తియు అత్యంత కృపగలవాడునైయుండి, తాను చేయనుద్దేశించిన కీడును చేయక పశ్చాత్తాపపడును." – యోవేలు 2:12,13

దుర్దినములు రాకముందే, శోధనలో పడకముందే ప్రార్థించడము నేర్చుకోవాలి. ప్రార్థనే అపవాది కోటగోడలను పడగొట్టి జయోత్సవముతో ముందుకు సాగిపోవుటకు శక్తికలిగిన యుద్ధోపకరమైయున్నది. కాబట్టి ప్రార్థన చేయాలి.


ప్రార్థన : ప్రభువా, మాలో ప్రార్థన లేమి ఉంటే తొలగించండి. ప్రార్థన చేయకపోతే పాపమని నేర్చుకున్నాము. నీవు శరీరధారిగా ఉన్నప్పుడు ప్రతి సమయములో ప్రతి విధమైన ప్రార్థన చేసావు. అట్టి ప్రార్థనాత్మను మాపై కుమ్మరించుమని యేసునామములో అడుగుతున్నాము తండ్రీ.. ఆమెన్!

2018 ఏప్రిల్ 1-15 క్రైస్తవనాడు ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక III

## ఆధ్యాత్మిక విజ్ఞాన ధారావాహిక - 3

# అభ్యర్థన - ఆచరణ - ఆశీర్వాదము

## ఆయన మీతో చెప్పునది చేయుడి



**Dr. Nireekshana K. Kancharla**
MA., MBA., M.A., M.Div., M.Th., D.Min., (Ph.D. In Phil. AU. AP)
Director : **Maranatha Theological Seminary**
Hyderabad

**రచయిత గురించి..!**

డా. నిరీక్షణ కె.కంచర్ల హైందవ కుటుంబములో జన్మించి, ప్రభు క్రీస్తు దర్శనభాగ్యమొంది గత 28 సంవత్సరాలుగా దేవుని సేవలో ఉన్నారు. సంఘ కాపరిగా, బైబిలు ఉపాధ్యాయులుగా, సువార్తికులుగా, గీత రచయిత మరియు పద్యగాయకునిగా దేవుని సేవలందిస్తూ, టి.వి., రేడియో మరియు రచనల ద్వారా దైవసేవలందిస్తున్నారు.

స్వదేశంలోనూ, విదేశాలలో దేశీయ విద్యతోబాటు పలు వేదాంత విద్యలను అభ్యసించి ప్రజా చైతన్య సేవలో కొనసాగుతున్నారు. బైబిలు ఉపాధ్యాయులుగా గత 28 సంవత్సరాలలో వేలమంది యువతీ యువకులకు తర్ఫీదు చేసారు. వారిలో అనేకులు సంఘ నిర్మాతలుగా, సువార్తికులుగా, ఉపదేశకులుగా దేశ విదేశాలలో సేవలందిస్తున్నారు.

వీరికి తబిత గుళ్ళపల్లి గారితో వివాహమై రూత్ హర్షిత మరియు గీత్ హర్మిత కుమార్తెలతో కుటుంబమును, సేవను కొనసాగిస్తున్నారు. వీరి సతీమణి తబిత మరనాత చిల్డ్రన్ హోమ్ డైరెక్టరుగా సేవలందిస్తు సంఘ సేవలలో సహకరిస్తున్నారు.

మన ప్రార్థనలకు ప్రతిఫలముగా దేవుడు చెప్పిన మాట విని, దాని ప్రకారం చేస్తే వచ్చే ఆధిక్యతలను, ఆశీర్వాదాలను గూర్చి మనం చర్చిస్తూవున్నాము. ఉచ్ఛ్వాస, నిశ్వాసాలు జీవ లక్షణాలైనట్లే, అభ్యర్థన, ఆచరణలు విశ్వాసుల యొక్క విశ్వాస ఉజ్జీవలక్షణాలని వేరుగా చెప్పనవసరం లేదు. ఈ సంచికలో మరొకరు వినయవిశ్వాసాలతో దేవుని మాటలను యధాతథంగా పాటించి, విజయమొందిన సగతులు తెలుసుకుందాం!

అబ్రహాము (అనేకులకు తండ్రి) అబ్రాము (ఘనతగల తండ్రి)గా ఉన్న కాలంలో, వారు హారానులో నివసించారు. ఈనాటి తూర్పు సిరియానే, ఆనాడు హారానుగా పిలిచేవారు. అబ్రహాము తమ్ముడైన లోతు కూడ, వారితోనే ఉండేవాడు. అప్పుడు సృష్టికర్తయైన దేవుని యెరుగని భక్తిమార్గంలో అబ్రహాము జీవించేవాడు. అటువంటి సమయంలో దేవుడు అబ్రహాముతో - "నీవు లేచి నీ దేశము నుండియు, నీ బంధువుల యొద్దనుండియు, నీ తండ్రి ఇంటినుండియు బయలుదేరి, నేను నీకు చూపించు దేశమునకు వెళ్ళుము. నిన్ను గొప్ప జనముగా చేసి, నిన్ను ఆశీర్వదించి, నీ నామమును గొప్పచేయుదును. నీవు ఆశీర్వాదముగా నుందువు" (ఆదికాండం 12:12) అన్నాడు. అప్పుడు అబ్రహాము వయసు డెబ్బదియైదేండ్లు. సంపూర్ణ విశ్వాసంతో, దేవునిలో పాదుకొనిన ఆ ప్రాథమిక దశలో, ఇతమిత్థంగా, గమ్యం తెలియని ప్రదేశానికి తాను, తన భార్యయైన శారాను, తన సహోదరుని కుమారుడైన లోతును, హానులో వారు ఆర్జించిన యావదాస్థిని, వారు సంపాదించిన సమస్తమైనవారిని తీసుకొని దేవుడు తనకాజ్ఞాపించిన చోటికి వెళ్ళటానికి బయలుదేరాడు అబ్రహాము!

ఈరోజులలో, ఒక ఊరులోనే, ఉన్న వీధిలోనుండి ప్రక్కవీధిలోని ఇంటికి మకాం మార్చటానికి మనం నానా యాతన పడుతుంటాము. ఒకవేళ వేరే ప్రాంతానికి వెళ్లదలచినా, ఎక్కడికి వెళ్లాలి, ఎందుకు వెళ్లాలి? అక్కడ ప్రయాణ సాధనాలు, సకల సౌకర్యాలూ ఉన్నాయా, అని ప్రశ్నిస్తాము. ఎక్కడికి వెళ్లాలో, వెళితే వచ్చే లాభమేమిటో కూడ తెలియని, అగమ్యగోచరమైన స్థితిలో ఎవరైనా, స్వస్థలం విడిచివెళతారా...? ఎట్టి పరిస్థితులలోను బంధుమిత్ర పరివార, ఆప్తజనులను, కట్టిన ఇంటిని, పెట్టిన పొయ్యిని విడిచి వెళ్ళరుగాకవెళ్ళరు. అబ్రహామునకు దేవునిపై సంపూర్ణ విశ్వాసం నెల కొనని ఆ తొలినాళ్లలో అతడు దేవుని మాటకు లోబడి, స్వదేశాన్ని, స్వజనాన్ని విడిచి వెళ్లటం, అతని వినయవివేకాలకు నిదర్శనమని చెప్ప వచ్చు!

దేవుని ఆశీర్వా దాలు పొందా లంటే, ఉన్న చోటును, బంధు మిత్రులను, సుఖ సంతోషాలను విడిచిపెట్టాలా? స్థాన భ్రంశం చెందనిదే, దేవుడు దీవింపడా? అనే ప్రశ్నలు మనలో ఉదయించవచ్చు! మనం నివసిస్తున్న కొన్ని కొన్ని ప్రదేశాలు దేవుని దీవెనలు పొంద టానికి అర్హమై నవిగా ఉండవు. అటువంటి సమ యాలలో, దేవుని ఆశీర్వాదాలను పొందాలనుకుంటే, అనర్హమైన ప్రాంతా లను విడిచిపెట్టి తీరాల్సిందే! ఎందు కంటే, అక్కడున్నటువంటి ప్రజల మానసిక పరిస్థితులు, ఆ విశ్వాసపు ధోరణులలో, దేవుని కార్యాన్ని నెరవేర్చటం అంత తేలికకాదు గదా! అందుకని, కాస్త దూరంగా వచ్చి దేవునిలో బలపడిన తరువాత, ఆ వదిలి వచ్చినవారికి కూడ, దైవసందేశమందీయగల సామర్థ్యం కలుగుతుంది. అందువల్ల స్వస్థలాన్ని విడిచి, దైవనిర్ధేశిత ప్రాంతానికి వెళ్ళవలసినదే! అందుకే దేవుడు కొంతమందికి స్థానభ్రంశం కలిగించినట్లు బైబిలులో చూడగలం!

ఆధ్యాత్మికంగా కూడ, మనలో దేవునికి విరోధంగా ఉన్న అంశాలను, అహాన్ని, ఆడంబరాలను, దురలవాట్లను విడిచిపెడితేనే గాని, మనకు దైవానుగ్రహం కలుగదు. ఇది ముమ్మాటికి నిజం! ఏది ఏమైనా, దైవాజ్ఞను తలదాల్చి, ఉన్న ఊరిని, సన్నిహితులన విడిచి, వేరొక నూతన ప్రదేశానికి, అనగా - దేవుడు ఎక్కడికి నడిపిస్తాడో, ఎక్కడ ఉంచుతాడో, తెలియని ప్రాంతానికి వెళ్లే సాహసం చేసిన అబ్రహాము విశ్వాసవీరాగ్రేసరుడనటంలో సందేహం లేదు. "అబ్రహాము పిలువబడినప్పుడు, విశ్వాసమును బట్టి, ఆ పిలుపునకు లోబడి, తాను స్వాస్థ్యముగా పొందనైయున్న ప్రదేశమునకు బయలువెళ్ళెను. మరియు ఎక్కడికి వెళ్లవలెనో, అది యెరుగకయే బయలువెళ్లెను" (హెబ్రి11:8).

అబ్రహాము తనకు కలిగినవాటిని తీసుకొని 'నెగెబు'నకు వెళ్లాడు. నేటి దక్షిణ పాలస్తీనునకు నెగెబు అని పేరు. దేవుడు అబ్రహామును బహుగా ఆశీర్వదించాడు. "అబ్రహాము వెండి, బంగారము, పశువులును కలిగి, బహుధనవంతుడై యుండెన" (ఆదికాండం 13:2). అబ్రహాము, లోతు కలిసి జీవింపలేనంతగా వారియాస్తి విస్తరించింది. కనుక, వారు ఒకరికొకరు వేరైపోయిరి. "అబ్రహాము కానాలో నివసించెఉ. లోతు ఆ మైదానమందున్న పట్టణముల ప్రదేశములలో కాపురముండి, 'సొదొమ' దగ్గర తనగుడారము వేసుకొనెను" (ఆదికాండం13:12). వీరిరువురు విడిపోవటానికి అసలు కారణం, అబ్రహాము, లోతు, పశువుల కాపరుల జగడాలు! అయితే, చిన్న చిన్న సమస్యలను ఓర్పుతో, వివేకంతో పరిష్కరించుకోలేక, తన ధనవ్యామోహాన్ని, స్వలాభపేక్షను తీర్చుకోవటానికి, ఈ కారణమును సాకుగా చూపి వేరుపడి, లోతువలె కుటుంబాన్ని ఛిన్నాభిన్నం చేసుకోవటం విచారకరం! కనుక, కుటుంబంలోని వ్యక్తులు, సంఘంలోని విశ్వాసులు, సమాజంలోని సేవకులు, లోతు చూపించినటువంటి కారణాలు చూపించి, వేరుపడటం దీవెనకరం కాదు!

అయితే, ఓ కుటుంబంలోని పిల్లలైనా, ఓ వ్యవస్థలోని భాగస్వాములైనా తమతమ బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహించటానికి విడిపోయి, సోదరభావం కలిగియుండటం తప్పుకాదు! దీనిని మనందరం జరిగిస్తూనేఉన్నాం. విడిపోవటం బాధ్యతలను గుర్తించటానికి, భారమును వహించటానికి ఉపయోగపడినప్పుడు, ఒక వ్యక్తిని వేరుచేసి బాగుచేస్తున్నామేగాని, మరొకటి కాదు గదా! ఆ మాటకొస్తే, 1వ శతాబ్ధంలోని క్రైస్తవ సంఘం కొన్నాళ్ళపాటు కలిసిఉంది. అప్పుడు వారు దేవునిలో బహుగా బలపడ్డారు. హింసలపట్ల విశ్వాసులు చెదరగొట్టబడ్డారు. వారు చెదిరిపోయిన ప్రతిచోట, సంఘాలను స్థాపించారు, అపొస్తలులు వాటిని బలపరచారు! ఆవిధంగా సంఘవ్యాప్తి జరిగింది. కలిసి ఉండి, కలహాలతో బ్రతకటం కంటే, స్నేహసౌహార్ర్ధాలతో వేరుపడి, ఐకమత్యంతో మెలగటం శ్రేయస్కరం కూడా! కొన్ని పరిస్థితులలో, సహృదయాలతో వేరై, దేవుని ఉద్దేశాలను నెరవేర్చటం సమంజసమే కదా! ఈ సంఘటనలను మనం అపొస్తలుల కార్యాలలో గమనించగలం!

తరువాత దేవుడు, అబ్రహామునకీయబోవు దేశమును, అతనికి చూపించుచు, - "ఎందుకనగా నీవు చూచుచున్న యీ దేశమంతటిని నీకును, నీ సంతానమునకును, సదాకాలము యిచ్చెదను. మరియు నీ సంతానమును, భూమిమీదనుండు రేణువులను లెక్కింపగలగిన యెడల నీ సంతానమును కూడ లెక్కింపవచ్చును" అనెను (ఆదికాండం 15:5). ఇక్కడ ఆకాశ నక్షత్రాలను, భూమిమీద నుండు రేణువులను లెక్కించటం మనకు చేతకాదు గాని, ఆకాశంలో 300 బిలియన్ నక్షత్రాలున్నట్లు, మొత్తం సుమారు లక్షకోట్ల నక్షత్రాలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు. ఇవి కాక, పాలపుంతలోని నక్షత్రాలను లెక్కగట్టి చెప్పటం కష్టతరమైన విషయం. ఇక, భూమిమీదనున్న రేణువులను కష్టపడి లెక్కకడితే, అవి - 700,500,000,000,000,000,000, (సెవన్ క్వింటిలియన్, ఫైవ్ క్వాడ్రిలియన్) అని లెక్కలు వేశారు. ఇవి మనం లెక్కింపలేనంత పెద్ద సంఖ్యలలో ఉన్నాయని చెప్పవచ్చు! సంఖ్యా విశేషాలను ఈ క్రింది విధముగా చెప్పవచ్చు.

1. 100 వేలు - 1లక్ష
2. 10 లక్షలు - 1 మిలియన్ (1000వేలు)
3. 10 మిలియన్లు - 1 కోటి (బిలియన్)
4. 1000 బిలియన్లు - 1 ట్రిలియన్
5. 1000 ట్రిలియన్లు - 1 క్వాడ్రిలియన్
6. 1000 క్వాడ్రిలియన్లు - 1 క్వింటిలియన్
7. 1000 క్వింటిలియన్లు - 1 సెక్స్టిలియన్
8. 1000 సెక్స్టిలియన్లు - 1 సెప్టిలియన్
9. 1000 సెప్టిలియన్లు - 1 ఆక్టిలియన్
10. 1000 ఆక్టిలియన్లు - 1 నాన్టిలియన్

దేవుని కార్యాలు ఆశ్చర్యభరితాలు! అబ్రహాము దేవుని నమ్మాడు, అదే అతనికి నీతిగా యెంచబడింది (ఆదికాండం 15:6).

శత్రువులు సొదొమ, గొమొఱ్ఱా రాజులను, జయించి, అచటివారి ఆస్తులను, ఆహార పదార్థాలను దోచుకొనిపోయారు. అక్కడే నివాసమున్న లోతును, అతని ఆస్థిని వారు పట్టుకొనిపోయినట్లు, అబ్రహామునకు వార్తవచ్చింది. అంత అబ్రహాము తన ఇంట పుట్టి, అలవరచబడిన 318 మందిని వెంటబెట్టుకొనిపోయి, శత్రురాజులతో యుద్ధముచేసి, వారిని జయించి, "ఆస్థి యావత్తు తిరిగి తెచ్చి తన తమ్ముడైన లోతును, అతని ఆస్థిని, స్త్రీలను, ప్రజలను తిరిగి తీసుకొనివచ్చెను (ఆదికాండం 14:16). తనను కాదని, పెంచిన మమకారాన్ని, బంధాలు బాంధవ్యాలను తెంచుకొని, కేవలం సొమ్ములకొరకైన స్వార్థంతో దూరమైన మనిషికి, అబ్రహాము సహాయం చేయటం గొప్ప లక్షణం! ఇది దైవజ్ఞులకు, క్షమాసమర్థులకు సాధ్యమయ్యే దైవకార్యమేగాని, మరొకటి కాదు!

"షాలేము రాజైన మెల్కీసెదెకు రొట్టెను, ద్రాక్షారసమును తీసుకొని, యుద్ధవిజయుడై తిరిగివచ్చు అబ్రహాము నెదుర్కొనవచ్చెను. ఈ మెల్కీసెదెకు సర్వోనతుడగు దేవునికి యాజకుడు!" (ఆదికాండము 14:18). రొట్టె, ద్రాక్షారసము క్రీస్తుప్రభువును సూచిస్తున్నాయి! క్రీస్తు సిలువ మరణ, పునరుత్థానములు జరుగకముందే, మెల్కిసెదెకు ద్వారా ప్రభుని ప్రథమాగమనం గుర్తుచేయబడిందని మనం భావించవచ్చు! తరువాత యెషయా, యిర్మియా, మొదలైన దీర్ఘదర్శులద్వారా,

### ఆధ్యాత్మిక విజ్ఞాన ధారావాహిక - 3

# అభ్యర్థన - ఆచరణ - ఆశీర్వాదము

## ఆయన మీతో చెప్పునది చేయుడి

క్రీస్తు నరావతార విషయసంగ్రహాలు ప్రవచింపబడుట మన మెరిగినదే!

శత్రురాజైన 'కదొర్లాయోమెరు'ను అబ్రహాము జయించి వస్తున్నప్పుడు, సొదొమ రాజు, అతనిని అభినందించటానికి బయలుదేరి వచ్చాడు. అతడు - మనుష్యులను నాకిచ్చి, ఆస్తిని నీవే తీసుకొనుమని అబ్రహాముతో చెప్పగా, అబ్రహాము - నేనే అబ్రహామును ధనవంతునిగా చేసితినని నీవు చెప్పకుండునట్లు, ఒక నూలుపోగైనను, చెప్పులవారైనను, నీవాటిలో ఏదైనను తీసికొనననని దేవుని యెదుట ప్రమాణం చేశానని చెప్పాడు! (ఆదికాండం 14:21-23). అబ్రహాములోనున్న భక్తి విశ్వాసాలు, యుద్ధవిద్యానైపుణ్యాలు ఆత్మాభిమానం, పరేంగితావగాహనం (ఇతరుల అంతరంగిక వైఖరిని గ్రహించటం) మనం గమనిస్తే అతనిని ధీరోదాత్తుడైన నాయకునిగా సంభావింపవచ్చు! సొదొమ రాజు, తన ఆధిక్యాన్ని చాటుకోవటానికి, కొల్లసొమ్ము (ఆస్థి)ని తీసుకోమంటే, అతనికా అవకాశమియ్యకుండా, అతనిలోనున్న దర్పాన్ని, గర్వోద్ధతిని, డాంబికాన్ని ముందే గ్రహించి, సున్నితంగా తిరస్కరించి, దేవునికే ఆధిక్యాన్ని, ఆధిపత్యాన్ని, సర్వశక్తి సామర్థ్యాలను ఆరోపించిన అబ్రహాము యొక్క ఔదార్యాన్ని, ధీరోదాత్తతను మనం ఆదర్శంగా గ్రహించాలి! అంతేకాని, హద్దుమీరిన స్వాభిమానం కాదు!

షాలేము రాజైన మెల్కీసెదెకు అబ్రహామును ఆశీర్వదింపగా, అబ్రహాము అన్ని వస్తువులలో అతనికి పదవభాగం సమర్పించాడు! దశమభాగాన్ని దేవునికర్పించాలనే ఆజ్ఞ రాకముందే, అబ్రహాము అన్నిటిలో పదవభాగాన్ని యాజకుడైన మెల్కీసెదెకునకు సమర్పించాడు. ఇది మనకు ఆశ్చర్యంగాఉన్నా, దేవుడు తన భక్తులకు భవిష్యద్దర్శనాన్ని, భవిష్యద్ జ్ఞానాన్ని ప్రసాదిస్తాడనటంలో ఆశ్చర్యం లేదు! కొందరు దశమభాగగార్పణమనేది పాతనిబంధనలో చెప్పబడిన మాట కదా, క్రీస్తు వచ్చినతరువాత యీ దశమభాగాలను అర్పించటానికి, ఎక్కువ ప్రాధాన్యమీయనవసరం లేదు కదా, అని వాదిస్తారు. వాక్యాన్ని సరిగా పరిశీలన చేయక, అపరిపక్వతతో కూడిన మిడిమిడి జ్ఞానంతో, కొందరు వితండవాదనలు చేస్తారు. పౌలు కొరింథి సంఘానికి వ్రాస్తూ - "నేను వచ్చినప్పుడు చందా పోగుచేయకుండ, ప్రతి ఆదివారమున, మీలో ప్రతి వాడును వర్ధిల్లిన కొలది, తనయొద్ద కొంత సొమ్ము నిలువచేయవలెను. నేను వచ్చినప్పుడు, మీరెవరిని యోగ్యులని యెంచి పత్రికలిత్తురో, వారిచేత మీ ఉపకారద్రవ్యమును, యెరూషలేమునకు పంపుదును" (1కొరింథీ. 16:2,3) అన్నాడు. ఇచట దశమభాగమని లేదుగాని, ప్రతివాడు తాను వర్ధిల్లినకొలది అని ఉంది. అంటే కేవలం దశమభాగమే కాదు, తన సమృద్ధిలో నుండి ఎంతైనా యివ్వవచ్చునని భావం!

మరొక సంఘటనను గమనిద్దాం! యేసు కానుకపెట్టె యెదుట కూర్చొని, జనసమూహము ఆ కానుకపెట్టెలో డబ్బులు వేయటం గమనిస్తున్నాడు. ధనవంతులైనవారు అనేకులు అందులో విశేషంగా సొమ్ము వేస్తున్నారు. ఒక బీద విధవరాలు వచ్చి, రెండు కాసులు వేయగా, ప్రభువు తన శిష్యులను పిలిచి - "కానుకపెట్టెలో డబ్బులు వేసినవారందరికంటే, ఈ బీద విధవరాలు ఎక్కువ వేసెనని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. వారందరు తమకు కలిగిన సమృద్ధిలో నుండి వేసిరిగాని, యీమె తన లేమిలో తనకు కలిగినదంతము అనగా, తన జీవనమంతయు వేసెనని చెప్పెను" (మార్కు 12:43,44). వంతులతో పనిలేకుండ, తనకు కలిగినదంతా, అనగా నూరు వంతులు దేవునికి సమర్పించిన ఆ బీద విధవరాలు శ్లాఘనీయపాత్రురాలు కదా!

బేతనియలో, సీమోను ఇంట, అత్తరుతో ప్రభువుని పాదాభిషేకం చేసిన ఆ స్త్రీకి, దాదాపు రూ.160ల విలువగల అత్తరు ఎక్కడనుండి వచ్చింది? 2000 సంవత్సరాల క్రితం రూ.160లంటే, అప్పటి సగటు మనిషి సంవత్సరాదాయం! ఎన్నిరోజుల కూలిడబ్బులు దాచి, ప్రభుని కోసం అత్తరు కొన్నదో మనం ఆలోచిస్తే, దశమభాగాలు, అర్థభాగాలు అనే ప్రశ్న ఉండదు కదా! (మత్తయి 26:6-13).

పౌలు కొరింథీ సంఘానికి వ్రాస్తూ - "మరియు వారు నిరుపేదలైనను, వారి దాతృత్వము బహుగా విస్తరించెను. ఈ కృప విషయములోను, పరిశుద్ధుల కొరకైన పరిచర్యలో పాలుపొందు విషయములోను, మన:పూర్వకముగా, మమ్మును వేడుకొనుచు, వారు తమ సామర్థ్యము కొలదియే గాక, సామర్థ్యము కంటే ఎక్కువగా తమంతట తామే యిచ్చిరని మీకు సాక్ష్యమిచ్చుచున్నాను" అంటున్నాడు! (2 కొరింథీ. 8:2-4. అంతేకాకుండ - "కావున తలపెట్టుటకు సిద్ధమైన మనస్సు, మీలో ఏలాగు కలిగెనో ఆలాగే, మీ కలిమికొలది, సంపూర్తియగునట్లు మీరు ఆ కార్యమును ఇప్పుడు నెరవేర్చుడి" (2కొరింథీ. 8:11) అని కూడ తెలియజేస్తున్నాడు. కాబట్టి పాతనిబంధన కాలంలోని పదవ వంతు మాత్రమే కాకుండా, మనం వర్ధిల్లినకొలది, మన కలిమికొలది, ప్రభువుకర్పించటానికి వెనుకాడకూడదు. అయితే, ఈరోజులలో ఎంతో మంది విశ్వాసులు తమ శక్తికిమించి, సేవ కొరకు ఆర్థిక సహకారమందించుచున్నందున, సేవా కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరుగుతున్నాయని విశ్వాసులు మరచిపోరాదు!

దేవుని మాట విని, ఆయన చెప్పినదానిని ఆచరిస్తే, "నిన్ను ఆశీర్వదించువారిని, ఆశీర్వదించెదను. నిన్ను దూషించువారిని శపించెదను. భూమి యొక్క సమస్తవంశములు నీయందు ఆశీర్వదింపబడునని" ఆయన చెప్పిన మాటలు మనలో కార్యరూపం ధరిస్తాయనటంలో అనుమానం అవసరంలేదు (ఆదికాండం 12:2,3). ఆ విధంగా ఆచరించి, అందరు దేవుని ఆశీర్వాదాలు పొందాలని ఆకాంక్షిస్తున్నాము!

మరొక ముఖ్యవిషయమేమిటంటే, ఈ లోకంలో ఉన్న ధనకనక వస్తుసంపదలన్నీ దేవునివే! ఆయన యిచ్చిన సంపదను, ఆయనకర్పించటంలో పదవ వంతని, ఇరవైయ్యవ వంతని ముందు వెనుకలాడటం హాస్యాస్పదం! "వెండి నాది, బంగారు నాది. ఇదే సైన్యములకధిపతియగు యెహోవావాక్కు"! (హగ్గయి 8:2).

పై సందర్భాలను పరిశీలిస్తే, అర్థవంతమైన భక్తి జీవితాన్ని అవగాహనతో, ఆరాధ్యభావనలతో జీవించి, అబ్రహాము దేవుడు చెప్పినవాటిని, ఆయన చిత్తంలో ఉన్న సంగతులను గ్రహించి, జరిగించిన భక్తి రసభరిత విధానాలు, నిజంగా ఆశ్చర్యం! దేవుడు ఏనాడో యిచ్చిన వాగ్దానం కోసం, విశ్వాసంతో నిరీక్షించటం ఆయనలో ఉన్న అచంచలమైన నమ్మకానికి ప్రబల నిదర్శం!

కాలక్రమంలో దేవుడు తన మాటను నెరవేర్చాడు. "ఎట్లనగా, దేవుడు అబ్రహాముతో చెప్పిన నిర్ణయకాలములో శారా గర్భవతియై, అతని ముసలితనమందు, అతనికి కుమారుని కనెను. అప్పుడు అబ్రహాము తనకు పుట్టినవాడును, తనకు శారా కనినవాడునైన, తన కుమారునికి 'ఇస్సాకు' అని పేరుపెట్టెను" (ఆదికాండం21:2,4).

అబ్రహాము, మమ్రే దగ్గరనున్న సింధూరవనంలోనున్నప్పుడు, దేవుడతనికి ప్రత్యక్షమై, మీదటికి, ఈ కాలానికి నీదగ్గరకు వస్తాను. అప్పుడు నీ భార్యయైన శారాకు కుమారుడు పుడతాడని సెలవిచ్చాడు. ఆ వృద్ధదంపతులైన అబ్రహాము, శారాలకు అనుమానం వచ్చింది. శారా నవ్వుకుంది. దేవుడు గ్రహించాడు. తనకు అసాధ్యం ఏదీ లేదని నిరూపించాడు. శారాకు కుమారుడు పుట్టగానే, ఆనాటి నవ్వు ఆమె హృదయంలో మెరిసింది. "దేవుడు నాకు నవ్వు కలుగజేసెను. వినువారెల్ల నా విషయమై నవ్వుకొందురనెను" (ఆదికాండం 21:6). ఇస్సాకు అనగా నవ్వే!

కాగా, దేవుడు చెప్పిన దానిని విని, ఆచరించినట్లయితే, మనం అడిగినవాటికంటే, అడుగనున్నవాటికంటే, మించి, అనంతమైన ఆశీర్వాదాలను ఆయన మనకనుగ్రహిస్తాడనేది అక్షర సత్యం!

**-మరనాత (సశేషం)**



### పాస్టర్ ప్రవీణ్ దుర్భోధ!

● తమపై వస్తున్న విమర్శలు ఎదుర్కోడానికి ఇస్కరియోతు యూదాను అడ్డుపెట్టుకోజూస్తున్న వైనం హాస్యాస్పదం! ● అందుకు సంబంధించిన వీడియో వాట్సాప్‌లో హల్‌చల్! ● పరిశుద్ధ గ్రంథాన్ని చదివి, ధ్యానించే సమయం లేకపోవడమే అందుకు కారణమా? ● తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతానికి అదో హాట్ టాపిక్‌గా మారింది.

(వివరాలు తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో)

# 'న్యూస్ పేపర్లు.. పుస్తకాల వల్ల మోసపోతున్న క్రైస్తవులు!

### బహుపరాక్!!

క్రైస్తవుల్లో చాలామంది న్యూస్ పేపర్లు, పుస్తకాల వల్ల మోసపోతున్నారన్నది నిర్వివాదం.

న్యూస్ పేపర్ అంటూ కొందరు, మంత్లీ లేక బైమంత్లీ పుస్తకాలంటూ మరి కొందరు బయల్దేరుతున్నారు. అందులో ఎన్నో మోసకరమైనవే! అందు అత్యధికులు ఆ యా పేపర్లు లేక పుస్తకాలను వారు చెప్పినట్లే వారానికో పదిహేను రోజులకో, నెలకో, రెండు నెలలకో ఓసారి పంపట్లేదని తెలుస్తోంది. వారు చెప్పినట్లే సంవత్సరానికి అందాల్సిన 'సంఖ్య'ను వారు అందించలేకపోతున్నారు. అన్నీ ప్రచురించలేకపోయినా కనీసం చెప్పిన సంఖ్యలో 80 శాతమైనా ప్రచురించాలిగా! అదీ అనేకులు చేయట్లేదని నేడనేక చోట్ల విశ్వాసుల్లో చర్చలు మొదలయ్యాయి. ఇదో శుభపరిణామమని 'క్రైస్తవనాడు' భావిస్తోంది. అలాంటివారందరికి 'క్రైస్తవనాడు' అభినందనలు తెలుపుతోంది.

### పేపర్లను, పత్రికలను ప్రోత్సహిస్తున్న వారికోమాట!

మీ దగ్గరకొస్తున్న పేపర్లు, పత్రికలు ఆ యా పత్రికలవారు చెప్పినట్లు మీకు అందుతున్నాయా? మీకు అందుటలో కాస్త ఆలస్యమైనా పరవాలేదు.. అందుకు పోస్టల్‌తో బాటు మరికొన్ని కారణాలుండొచ్చు. అసలు అవి ముద్రించబడుతున్నాయా? లేక అప్పుడప్పుడు ఎవరైనా డబ్బులిస్తే వారిని గురించే వ్రాసేందుకు అవి ముద్రించబడుతున్నాయా? అన్నది మీకు సులువుగానే తెలిసిపోతుంది.. గమనించుకోవాలి.

ఏ పత్రికైనా ఎన్నాళ్లనుంచి వస్తోంది అన్నది 'సంపుటి' తెలుపుతుంది. ఆ సంవత్సరంలో అది ఎన్నోదో అన్నది 'సంచిక' నెంబరు తెలుపుతుంది. కాబట్టి మీరందరు పత్రికల్లో ఇస్తున్న 'సంపుటి' అనగా ఎన్నో సంవత్సరం, 'సంచిక' అనగా ఎన్నో పేపరు / పత్రిక అన్నది గమనించి సరిచూసుకోవాలి. లేకుంటే పత్రికల వారిని మీకు అందని పేపర్లను పంపమనాలి. వారు నిజంగా ముద్రిస్తేనే మీకవి పంపగలరు. మీరంతా అలావుంటే ఏ పేపరు వారూ, పత్రికల వారు మిమ్మల్ని మోసం చేయరు. వారికీ భయం కలుగుతుంది. ఇట్టి భయం లేక ఎప్పుడో వారికి నచ్చినప్పుడు.. పండగల సందర్భాలప్పుడు పేపర్లు, పుస్తకాలను ముద్రించేందుకు మీ యొద్దకొస్తుంటారు.. అడ్వర్టైజ్ మెంట్స్, కానుకలంటూ దండుకొంటూ రకరకాలుగా మిమ్మల్ని మోసగిస్తుంటారు. అందువల్ల నిజంగా పేపర్లు, పత్రికలు ముద్రిస్తూ మీకు పంపుతున్న వారికి నష్టం కలుగుతోంది. దీన్ని మీరందరూ గమనించాలని కోరుతున్నాం. తమ పబ్బం గడుపుకొంటూ.. పత్రికలంటూ మీ సొమ్మును దోచేస్తున్న వారిని ఓ కంట కనిపెట్టాలనీ కోరుతున్నాం. మీకు అలాంటి వారెవరైనా ఎదురైతే వారి వివరాలు మాకందించండి చాలు. మిగతాది మేం చూసుకొంటాం. తర్వాతి పేపర్లలో వారి బండారాన్ని బట్టబయలు చేస్తాం.

పేపర్ల పేరున, పత్రికల పేరున ఎవరూ తమ కష్టార్జితాన్ని పోగొట్టుకోరాదన్న అనేకమంది అభిప్రాయాన్నే ఇప్పుడు మీకిలా తెలుపుతున్నాం. మరికొందరు పేపర్లవారు, పత్రికలవారు ఆ యా పత్రికలను ముద్రించనే ముద్రించరు. కేవలం ఈ-మెయిల్స్, వాట్సప్, ఫేస్‌బుక్ తదితర మాంద్యమాల ద్వారా సాఫ్ట్ కాపీలను పంపుతుంటారు. వారిని ముద్రించబడిన మీ పేపరును పంపండని అడగండి చాలు. వారి బండారం బైటపడుతుంది.

ఎందరో మాకు తెలుపుతున్న దాన్ని బట్టే పేపర్లు, పత్రికల పేరున ఎవరూ మోసపోరాదని దీన్ని మీ దృష్టికిలా తీసుకొచ్చాం.

**- బ్రదర్ వై.కనకరాజు**

(దీనిపై మీకే ప్రశ్నైనా, సందేహమైనా ఉంటే.. 'క్రైస్తవనాడు'కు రాయండి)

## బహిరంగంగా ఒప్పుకుంటేనే.. రక్షణ!



మనం చేసిన పాపాలను అందరియెదుట ఒప్పుకుంటేనే రక్షణ! అందుక్కారణం – అందరి యెదుట ఒప్పుకున్నామన్నది మనల్ని ఎల్లప్పుడు హెచ్చరిస్తుంటుంది. అందువల్ల ఒప్పుకున్న వాటిని మరలా చేసేందుకు సాహసించం. అందుకే యేసుని కూడా ప్రభువని నోటితో ఒప్పుకోవాలని పరిశుద్ధ గ్రంథం ఖండితంగా చెబుతోంది. ఒప్పుకున్న మనం మరలా తప్పిపోకుండేందుకు అది మనల్ని నిరంతరం కాపాడుతుందనిన్నట్లు సిలువ శ్రమలను గురించి ఓ సాయంత్రం వేళ కల్వరి బాప్టిస్ట్ చర్చ్‌లో అధ్యక్షులు రెవ.పి.వి.ప్రసాద్ ప్రసంగించినదాంట్లో ఓ చిన్ని భాగాన్నే మీకిలా అందించాం – 'క్రైస్తవనాడు' ప్రతినిధి, విశాఖపట్నం.

## 'ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ లీడర్స్ ఫోరం (APCLF)'

# కేంద్ర కమిటీ సమావేశం!

### ● ప్రతి జిల్లాకు కో-కన్వీనర్స్ ఏర్పాటు



జిల్లాలనుంచి వచ్చిన ప్రతినిధులతో సమావేశం.. ఇన్‌సెట్లో ఆలివర్ రాయి

'ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ లీడర్స్ ఫోరం' కన్వీనర్ ఆలివర్ రాయి ఆధ్వర్యంలో పదమూడు జిల్లాల నాయకులు విశాఖ కేంద్ర కార్యాలయంలో సమావేశమయ్యారు. ప్రతి జిల్లాకు ఫోరం తరపున క్రైస్తవ జనాంగానికి మేలు జరిగేవిధంగా పనిచేసేందుకు పెద్దలను నిర్ణయించారు. క్రైస్తవులపై జరుగుతున్న దాడులపై ఎలా స్పందించాలన్న దానిపై చర్చ జరిపారు. అలాగే ప్రతి జిల్లాలోను క్రైస్తవులకు అవసరమైన కమ్యూనిటీ హాళ్లు, బరియల్ గ్రౌండ్ స్థలాలు ప్రభుత్వమిచ్చేట్లు తగిన విధంగా కృషిచేయాలని తీర్మానించారు. అందుకు అవసరమైతే రిలే నిరాహార దీక్షలతోబాటు 'మహా ధర్నా'ను జరిపించాలన్న ధృడ వైఖరిని కనబర్చారు. ప్రభుత్వం ద్వారా క్రైస్తవులకు రావాల్సినవాటిని ఎలా పొందాలి, అందుకు ఏ ఏ అధికారుల్ని కలవాలి, సమస్యలను అధిగమించి ఎలా పరిష్కరించాలన్న దానిపై రాజ్యాంగం మనకిచ్చిన అన్ని హక్కులను పూర్తిగా వినియోగించుకునేలా 'ఎపిసిఎల్ఎఫ్' నిరంతర కృషితో ముందుకు సాగుతుందన్నారు. ప్రతిదాన్ని తప్పక సాధించగలమన్న భరోసాను వ్యక్తపరచారు. ఈ ప్రత్యేక సమావేశంలో స్టేట్ కన్వీనర్ ఆలివర్ రాయి, రెవ.విల్సన్‌బాబు, రెవ.భాస్కరరాజు, డి.ఎస్.వి.ఎస్. కుమార్ మరియు విశాఖ, విజయవాడ, కృష్ణా జిల్లా, శ్రీకాకుళం, విజయనగరం, గుడివాడ నుంచి క్రైస్తవనాయకులు పాల్గొన్నారు. మరికొందరు తమ మద్దతును ప్రకటించి అనివార్య కారణాలవల్ల హాజరుకాలేనందుకు విచారం వ్యక్తపరచారు.



జిల్లాలనుంచి హాజరైన ప్రతినిధులకు గుర్తింపు పత్రాలిచ్చి.. ప్రార్థనలో పాల్గొన్న ఆలీవర్ రాయి



**పాస్టర్లకు వెన్నుదన్నుగా ఉండేవిధంగా.. ప్రభుత్వ గుర్తింపుపొంది.. అన్ని రకాల సహాయసహకారాలు లభించేట్లు.. విపత్కర పరిస్థితులెదురైతే తక్షణం స్పందించేట్లు.. ఇంకా ఎన్నోరకాలుగా సహకారాలను అందించేందుకు 'ఏపి స్టేట్ క్రిస్టియన్ లీడర్స్ ఫోరం' స్టేట్ కన్వీనర్ ఆలివర్ రాయి బృహత్తర ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. సేవకులు, విశ్వాసులు అందు సభ్యత్వం పొందడమేగాక దాని ద్వారా క్రైస్తవ సమాజానికి బలమైన సేవచేసేట్లు సిద్ధపడాలని అందుకోసం తమ ప్రార్థనల్లో గుర్తుచేసుకోవాలని 'ఎపిసిఎల్ఎఫ్' వారు కోరుతున్నారు.**

మరిన్ని వివరాలు తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో అందించబడతాయి

## జయశాలి పి.డి.సుందర్రావు మనుమరాలు.. డా.లాజరస్ ప్రసన్నబాబు కుమార్తె వివాహం!



నూతన వధూవరులు శివరాం, శాలిని లతో పెండ్లి కుమార్తె తండ్రి డా.ప్రసన్నబాబు దంపతులు, డా.జాన్‌సన్ విక్టర్ దంపతులు మరియు వారి పిల్లలు

<u>విజయనగరం :</u> జయశాలి పి.డి.సుందర్రావు మనుమరాలు మరియు డా.లాజరస్ ప్రసన్నబాబు, కృపా దంపతుల కుమార్తె శాలిని వివాహం శివరాంతో మోదవలస యూనివర్సిటీ క్యాంపస్‌లో జరిగింది. దేశవ్యాప్తంగానున్న యూనివర్సిటికి చెందిన ప్రొఫెసర్లు, జాయింట్ డైరెక్టర్లు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఇరు పక్షాలకు చెందిన బంధుమిత్రులు హాజరై నూతన దంపతులను దీవించారు.

బిఒయుఐ జాయింట్ డైరెక్టర్ ఉపేంద్ర తొలిపలుకుల్లో దైవ వాక్యమందించారు. తదనంతరం డా.జాన్సన్ విక్టర్ వర్తమానమందించారు. డా.లాజరస్ ప్రసన్నబాబు దంపతులు అందర్నీ పేరుపేరునా పలుకరిస్తూ తమకున్న ప్రేమను చాటారు. హైద్రాబాద్ నుంచి బిషప్ హ్యారీ సెబాస్టియన్ జయశాలి కుటుంబంతో తనకున్న అనుబంధాన్ని పంచుకుంటూ వధూవరులకు గ్రీటింగ్స్ తెలుపుతూ దీవించారు.

ఆతిధ్యమిచ్చుటలోను, కార్యక్రమాల నిర్వాహణలోను బిఒయుఐ అధినేత జయశాలి పి.డి.సుందర్రావు తనదైన శైలి కనబరుస్తూ.. అనేకులకు మాదిరికరంగా అనిపించేట్లు జరుపుతారన్నది ఈ వివాహం మరోసారి నిరూపించిందన్నది పలువురి మాటల్లో నాడక్కడ వినిపించింది. డా.లాజరస్ ప్రసన్నబాబు తమయెడల కనబర్చే ప్రేమనుబట్టి ఈ వివాహానికి హాజరయ్యామని తెలంగాణ నుంచి వచ్చిన బ్రదర్ ప్రేమ్ కుమార్, శివలక్ష్మి దంపతులు చెప్పారు. వీరు 'క్రైస్తవనాడు' పేపరు ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు దంపతుల కుమార్తె అల్లుడు. దంపతులను దీవించినవారిలో 'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు, మంగమ్మ దంపతులున్నారు.

## నేను.. ప్రేమ !



**డి.ఎస్.ఎన్.రాజు**
గ్రేస్ ఫెలోషిప్, గాజువాక,
విశాఖపట్నం.

నేను దీర్ఘకాలము సహింతును, నేను దయచూపింతును
నేను మత్సరపడను, నేను డంబముగా ప్రవర్తింపును
నేను ఉప్పొంగను, నేను అమర్యాదగా నడువను
నేను స్వప్రయోజనమును విచారించుకొనను
నేను త్వరగా కోపపడను
నేను అపకారమును మనస్సులో ఉంచుకొనను
నేను దుర్నీతి విషయమై సంతోషించక సత్యమందు సంతోషింతును
నేను అన్నిటిని తాళుకొందును, నేను అన్నిటిని నమ్ముదును
నేను అన్నిటిని నిరీక్షించుదును, నేను అన్నిటిని ఓర్చుదును
నేను శాశ్వతకాలముందును

**ప్రేమ స్తోత్రం!**

### రచయితను గురించి!

**విశాఖపట్నం గాజువాక ప్రాంతంలో పరిచర్యచేస్తున్న రెవ.డా.డి.ఎస్.ఎన్. రాజుగారు గాజువాక, విశాఖజిల్లాల్లోనే గాక ఇతర జిల్లాల్లోను అనేకులకు పరిచయమైనవారు. సేవలో దేవునిదే ప్రథమ స్థానమంటూ అందుకు తగినట్లు ప్రార్థనల్లో.. వాక్య పరిచర్యల్లో.. సమాజసేవల్లో వారితోబాటు సంఘస్తులనూ మమేకం చేస్తూంటారు. నిరంతర ప్రయాణాలు చేస్తున్నా అలుపెరుగని వారిలా కనబడుతుంటారు. ఎవ్వరు ఏ సమయాన వచ్చినా వారిని చిరునవ్వుతో ఆప్యాయంగా పలుకరిస్తుంటారు. తగు విధమైన సహాయసహకారాలు అందిస్తుంటారు. పొందినవారూ అలానే అందరి యెడలా ఉండాలని కోరుతుంటారు. వారు ప్రతియేటా చేసే ప్రత్యేక ప్రార్థన గురించి వింటే ఆశ్చర్యం కలుగక మానదెవరికైనా! అదేంటో తెలుసుకోవాలనిపిస్తుందా? అయితే కొంత ఓపిక పట్టాలి మీరు. ఆ వివరాలు మరోసారి ఇస్తాం - ఎడిటర్.**








Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.